# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09  సంచిక : 203  పేజీలు : 08, వెల రూ. 5రూ/  గురువారం- 31 - జూలై- 2025


## భూదాన్ భూములపై విచారణకు సిద్ధం




## సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేష్‌గౌడ్ భేటీ..



- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం భేటీ అయ్యారు.
- ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు.
- పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు.

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశం
- సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్
- పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌పై చర్చ




హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో వారు భేటీ అయ్యారు. తెలంగాణలో పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌లపై ఢిల్లీలో పోరాడేందుకు కార్యాచరణపై చర్చించారు. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణ వీరి మధ్య చర్చకు వచ్చింది. ఆగస్టు 5న పార్లమెంటు ఉభయసభల్లో

## నింగిలోకి దూసుకెళ్లిన " రాకెట్

- రోదసి నుంచి కన్ను- ఇది ప్రకృతి వైపరీత్యాలను ఎలా ట్రాక్ చేస్తుందంటే?
- భారత్, అమెరికా కలిసి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ప్రయోగం విజయవంతంగా పూర్తయింది.
- 2,392 కిలోల బరువున్న ' శాటిలైట్?ను మోసుకుని 16' నింగిలోకి దూసుకువెళ్లింది. ఈ రాకెట్ "



ఢిల్లి : భారత్, అమెరికా కలిసి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ప్రయోగం విజయవంతంగా పూర్తయింది. ఇవాళ సాయంత్రం 5:40 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. 2,392 కిలోల బరువున్న ' శాటిలైట్?ను మోసుకుని 16' నింగిలోకి దూసుకువెళ్లింది. ఈ రాకెట్ " ఉపగ్రహాన్ని 98.40 వంపుతో 743 కిలోమీటర్ల సూర్య-సమకాలిక కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. సూర్య-సమకాలిక కక్ష్య అంటే?: అనేది దాదాపు ధ్రువ కక్ష్య. దీనిని హీలియోసింక్రోనస్ ఆర్బిట్ అని కూడా పిలుస్తారు. ఇక్కడ ఒక ఉపగ్రహం ప్రతిరోజూ ఒకే స్థానిక సమయంలో భూమిపై పాయింటవుట్ చేసిన బిందువు మీదుగా వెళుతుంది. ఈ సూర్య-సమకాలిక కక్ష్య ఇమేజింగ్, నిఘా, వాతావరణ ఉపగ్రహాలకు ఉపయోగపడుతుంది. మిగతా..2లో

## భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన అమెరికా

- భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు.
- రష్యా నుంచి భారత్? చాలా వరకు సైనిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తోందని
- భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన అమెరికా- ఆగస్టు 1 నుంచి అమల్లోకి
- వచ్చే నెల యూఎస్ బృందం భారత్?కు రానుంది.



ఢిల్లి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకున్నదంతా చేశారు. భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. ఆగస్టు ఒకటి నుంచి ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని చెప్పారు. చాలా కాలంగా భారత్ తమకు మిత్ర దేశంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయినప్పటికీ భారత్ విధిస్తున్న అధిక సుంకాల కారణంగా ఇన్నేళ్లలో అమెరికాతో చాలా తక్కువ వాణిజ్యం జరిగినట్టు ట్రూత్? సోషల్?లో పోస్ట్ చేశారు. మిగతా..2లో

## అప్పటివరకూ పాక్‌కు సింధూ జలాలు ఇవ్వం..



- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టుగా నీరు, రక్తం కలిసి ప్రవహించవని జైశంకర్ పునరుద్ఘాటించారు.
- సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు.

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ విధించిన ఆంక్షల్లో భాగంగా నిలిపివేసిన సింధూ నదీ జలాల ఒప్పందం

## ట్రంప్ మాటలు అబద్ధమని మోదీ చెప్పలేకపోతున్నారు



- కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబుతున్నారని ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్న
- ప్రస్తావన తీసుకురాలేదని లోక్?సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బుధవారం ఆరోపించారు.
- "మోదీ తన రెండు గంటల ప్రసంగంలో ఒక్కసారి కూడా ట్రంప్ పేరును ప్రస్తావించలేదు.

ఢిల్లి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పలేకపోతున్నారని కాంగ్రెస్? విమర్శించింది. భారత్?-పాక్? మధ్య కాల్పుల విరమణలో తాను కీలక పాత్ర పోషించానని ట్రంప్? దాదాపు 30సార్లు చెప్పిన నేపథ్యంలో దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆపరేషన్? సిందూర్?పై లోక్?సభలో చర్చ సందర్భంగా ట్రంప్? ప్రస్తావన తీసుకురాలేదని లోక్?సభ ప్రతిపక్షనేత మిగతా..2లో

## ఆ జిల్లాల ప్రజలకు బిగ్ అలర్ట్


భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద నీటి ప్రవాహంతో విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది పరవళ్లు తొక్కుతోంది. బుధవారం బ్యారేజీ వద్ద 3 లక్షల క్యూసెక్కుల నీరు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.




అమరావతి, జులై 30: భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద నీటి ప్రవాహంతో విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద మిగతా..2లో

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్ పై అనిశ్చితి... స్వల్పలాభాలతో ముగిసిన భారత స్టాక్ మార్కెట్

ఆగస్టు 1... భారత్-అమెరికా ఒప్పందానికి డెడ్ లైన్ అయినప్పటికీ సానుకూల ధోరణిలో భారత బెంచ్ మార్క్ సూచీలు మార్కెట్ సెంటిమెంట్ ను ప్రభావితం చేసిన పలు మొదటి త్రైమాసికం నివేదికలు



ఢిల్లి : బుధవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో భారత స్టాక్ మార్కెట్ మిశ్రమ సంకేతాల మధ్య స్వల్ప లాభాలతో ముగిసింది. ఆగస్టు 1 నాటికి మిగతా..2లో

## ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ భేటీ

- సింగపూర్ లో పర్యటిస్తున్న చంద్రబాబు, నారా లోకేశ్, ఇతర మంత్రులు
- విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచన



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థను కోరారు. సింగపూర్‌లో ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ బుధవారం నాడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిగతా..2లో

## చివరి రోజు ఘనంగా వీడ్కోలు పలికిన తెలుగు ప్రజలు



- సింగపూర్ లో నాలుగు రోజుల పాటు సాగిన చంద్రబాబు పర్యటన
- ఈ రాత్రికి ఉండవల్లి చేరుకోనున్న సీఎం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన నాలుగు రోజుల సింగపూర్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని

## సింగపూర్ పర్యటన ముగించుకుని ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు

- ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను పెంచడమే లక్ష్యంగా సింగపూర్ పర్యటన
- అవిశ్రాంతంగా సమావేశాలు, సదస్సులకు హాజరు
- మొత్తం 26 కార్యక్రమాలకు హాజరైన చంద్రబాబు, లోకేశ్, ఇతర మంత్రులు, అధికారులు



అమరావతి : పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. మంత్రులు నారా లోకేశ్, పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్మాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో మిగతా..2లో

## ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్
# యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ భేటీ

మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విశాఖపట్నం ఐటీతో పాటు డేటా సిటీగా అభివృద్ధి చెందుతోందని, జీసీసీ సెంటర్ల ఏర్పాటుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ఇటీవలే ఏఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖలో జీసీసీ ఏర్పాటుకు ఎంఓయూ కుదుర్చుకుందని గుర్తుచేశారు. జీసీసీలకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ విశాఖలో ఉందని, ఏబీమ్ కన్సల్టింగ్ అక్కడ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, వ్యయ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకొని ఏబీమ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవలకు విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. మంత్రి లోకేశ్ ప్రతిపాదనలకు ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజు సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ స్ట్రాటజీ, మేనేజ్‌మెంట్ ఐటీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, క్లౌడ్, సెక్యూరిటీ, అవుట్‌సోర్సింగ్ సేవలను అందిస్తుందని తెలిపారు. సింగపూర్, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మలేషియా, వియత్నాంలో తమ సంస్థకు సుమారు 1,200 మంది నిపుణులైన కన్సల్టెంట్‌లు ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, శాప్ ఆధారిత సేవలను అందించడంపై దృష్టి సారిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని టోమోకాజు హామీ ఇచ్చారు.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్ పై అనిశ్చితి...
# స్వల్పలాభాలతో ముగిసిన భారత స్టాక్ మార్కెట్

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కుదురుతుందా? అనేదానిపై అనిశ్చితి నెలకొన్నప్పటికీ, అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశానికి ముందు మార్కెట్ సానుకూల పనితీరును కనబరిచింది. మొదటి త్రైమాసికం ఆదాయ నివేదికలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేశాయి. సెన్సెక్స్ 143.91 పాయింట్లు పెరిగి 81,481.86 వద్ద ముగిసింది. గత సెషన్‌లో 81,337.95 వద్ద ముగిసిన సెన్సెక్స్ 81,594.52 వద్ద మంచి గ్యాప్-అప్‌తో ప్రారంభమైంది. పెట్టుబడిదారుల నుంచి మిశ్రమ స్పందనల మధ్య సూచీ పరిమిత శ్రేణిలో కదలాడింది, ట్రేడింగ్ సమయంలో 81,618.96 వద్ద ఇంట్రా-డే గరిష్ట స్థాయిని తాకింది. నిఫ్టీ 33.95 పాయింట్లు లాభపడి 24,855.05 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ లో ఎల్ అండ్ టీ, సన్ ఫార్మా, ఎన్టీపీసీ, మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్ లాభపడ్డాయి. టాటా మోటార్స్, పవర్ గ్రిడ్, బజాజ్ ఫిన్‌సర్వ్, మరియు కోటక్ బ్యాంక్ నష్టాల్లో ముగిశాయి. బ్యాంక్ నిఫ్టీ 71 పాయింట్లు పడిపోయింది. ప్రత్యేకించి పంజాబ్ నేషనల్ బ్యాంక్ మొదటి త్రైమాసికం నివేదికల తర్వాత బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాలు జరిగాయి. అయితే, నిఫ్టీ ఐటీ, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, నిఫ్టీ ఫిన్ సర్వీసెస్ లాభాలతో ముగిశాయి. అస్థిరత మధ్య విస్తృత మార్కెట్లు మిశ్రమ సెషన్‌ను అనుభవించాయి. నిఫ్టీ నెక్స్ట్-50, నిఫ్టీ-100 స్వల్పంగా పెరిగాయి, అయితే నిఫ్టీ మిడ్‌క్యాప్-100, నిఫ్టీ స్మాల్‌క్యాప్-100 తగ్గాయి. భారత రూపాయి మే 8 నుంచి అత్యంత ముఖ్యమైన సింగిల్-డే క్షీణతను ప్రదర్శించి, ఐదు నెలల కనిష్ఠ స్థాయికి చేరుకుంది.

# ఆ జిల్లాల ప్రజలకు బిగ్ అలర్ట్

కృష్ణా నది పరవళ్లు తొక్కుతోంది. దీంతో బుధవారం బ్యారేజీ వద్ద 3 లక్షల క్యూసెక్కుల నీరు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బ్యారేజీ నుంచి నీటికి దిగువకు విడుదల చేయాలని వారు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ స్పందిస్తూ.. ప్రజలకు కీలక సూచనలు చేశారు. కృష్ణా నదిలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కృష్ణా నదిలో ప్రయాణించ వద్దని చెప్పారు. వరద నీటిలో ఈతకు వెళ్ళడం కానీ, చేపలు పట్టడం వంటి పనులు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే జంతువులను నదిలో వదిలేయ వద్దని చెప్పారు.

### ఇంకా ఎండీ ప్రఖర్ జైన్ ఏమన్నారంటే..

కృష్ణా నది మీద ప్రాజెక్టుల్లోని నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున నదీ పరీవాహక ప్రాంత ప్రజలు, లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ కోరారు. బోట్లు, మోటర్ బోట్లు, పంట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించవద్దన్నారు. వరద నీటిలో ఈతకు వెళ్ళడం, స్నానాలకు వెళ్ళడం, చేపలు పట్టడం లాంటివి చేయకూడదన్నారు. పశువులు, గొర్రెలు, మేకలు వంటి జంతువులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని సూచించారు. మంగళవారం సాయంత్రం 7 గంటల నాటికి వివిధ ప్రాజెక్టులలోని వరద ప్రవాహం క్యూసెక్కుల్లో... సుంకేశుల వద్ద ఇన్ ఫ్లో 1.25 లక్షల క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 1.24 లక్షల క్యూసెక్కులు శ్రీశైలం డ్యామ్ వద్ద ఇన్ ఫ్లో 2.68 లక్షల క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 2.91 లక్షల క్యూసెక్కులు నాగార్జునసాగర్ వద్ద ఇన్ ఫ్లో 2.55 లక్షల క్యూసెక్కులు , ఔట్ ఫ్లో 2.48 లక్షల క్యూసెక్కులు పులిచింతల వద్ద ఇన్ ఫ్లో 1.56 లక్షల క్యూసెక్కులు , ఔట్ ఫ్లో 65,256 క్యూసెక్కులు ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 13,133 క్యూసెక్కులు ఉందన్నారు. గోదావరి, కృష్ణా నదుల వరద హెచ్చుతగ్గుల దృష్ట్యా పూర్తి స్థాయిలో వరద తగ్గే వరకు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## చివరి రోజు ఘనంగా వీడ్కోలు
# పలికిన తెలుగు ప్రజలు

రాష్ట్రానికి బయల్దేరారు. పర్యటన చివరి రోజున ఆయనకు సింగపూర్‌లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. నాలుగు రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో ముఖ్యమంత్రి 26 సమావేశాలు, కార్యక్రమాలలో పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక చర్చలు, ఒప్పందాలు ఈ పర్యటనలో భాగంగా జరిగాయి. ముఖ్యమంత్రి పర్యటన ముగించుకుని ఏపీకి బయల్దేరుతున్నారని తెలిసిన వెంటనే, సింగపూర్‌లోని తెలుగు ప్రజలు ఆయన బస చేసిన హోటల్‌కు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వీడ్కోలు పలికే సమయంలో "జై సీబీఎన్" అంటూ నినాదాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని తెలుగు ప్రజల అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్‌లోని తెలుగు ప్రజలు చూపిన ఆత్మీయ స్వాగతం, ప్రేమాభిమానాలను తాను మరువలేనని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రాత్రి 10:30 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి వెంటనే విజయవాడకు బయల్దేరి, రాత్రి 11:30 గంటలకు ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకుంటారని అధికార వర్గాలు తెలిపాయి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో
# పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టాలని నిర్ణయించారు. మరుసటి రోజు అంటే 6న జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, బీసీ సంఘాల నేతలు పాల్గొంటారు. 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందజేస్తారు. ఇందుకోసం ప్రత్యేక రైలులో ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి వెళతారు. ఢిల్లీ పర్యటన తర్వాత పాదయాత్ర యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు.

## సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్,
# మహేష్‌గౌడ్ భేటీ..



ఇవాళ(బుధవారం జులై 30) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల(జులై) 31వ తేదీ నుంచి వచ్చే నెల (ఆగస్టు) 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

## సింగపూర్ పర్యటన ముగించుకుని
# ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు.



### నిర్విరామంగా సమావేశాలు-సందర్శనలు

మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ, ఏఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

### ఆకట్టుకున్న తెలుగు డయాస్పోరా

మొత్తం పర్యటనలో సింగపూర్ లో నిర్వహించిన 'తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా' సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెంటనే బయల్దేరి రాత్రికే విజయవాడ చేరుకోనున్నారు.

# ట్రంప్ మాటలు అబద్ధమని మోదీ చెప్పలేకపోతున్నారు

మొదటి పేజి తరువాయి

రాహుల్ గాంధీ బుధవారం ఆరోపించారు. కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబుతున్నారని ప్రధాని మోదీ చెప్పలేరని, అలా చేస్తే ట్రంప్? సత్యాన్ని బయటపెడతారని లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. "ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి చెప్పలేదు. అక్కడ ఏం జరిగిందో స్పష్టంగా ఉంది. ఆయన ట్రంప్? అబద్ధం ఆడుతున్నారని చెప్పలేకపోతున్నారు. అది అందరికీ తెలుసు. అదే వాస్తవం. ట్రంప్ చెప్పేది అబద్ధమని చెబితే, ఆయనే బహిరంగంగా నిజం చెబుతారు. అందుకే ప్రధాని ఏం చెప్పలేకపోతున్నారు." అని రాహుల్ అన్నారు. వాణిజ్య ఒప్పందం కోసం భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ట్రంప్? అబద్ధం చెబుతున్నారని ప్రధాని మోదీ స్పష్టం చేసి ఉండాల్సిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అబద్ధం చెబుతున్నారని తెలిపేందుకు ప్రధాని మోదీకి ధైర్యం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ విషయంలో ఏదో అనుమానంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని తాము ఎప్పుడూ అంగీకరించలేదని, అది ఇప్పటికీ ఆమోదయోగ్యం కాదని తెలిపారు. అలాంటిది దీనిని వారు ఎందుకు అంగీకరించారని, ఇందుకు గల కారణాలు ఏంటో వారు దేశానికి చెప్పాలని ఖర్గే ప్రశ్నించారు. "మోదీ తన రెండు గంటల ప్రసంగంలో ఒక్కసారి కూడా ట్రంప్ పేరును ప్రస్తావించలేదు. 'ట్రంప్ అబద్ధం చెబుతున్నారు, అలాంటి అర్థంలేని విషయాలను మేము సహించము' అని చెప్పే ధైర్యం మోదీకి లేదు. ట్రంప్ వ్యాఖ్యలను ఖండించి, దేశ ప్రతిష్టను వక్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పి ఉండాలి." అని ఖర్గే అభిప్రాయపడ్డారు. అంతకుముందు మంగళవారం ఆపరేషన్ సిందూర్?పై చర్చ సందర్భంగా మాట్లాడిన రాహుల్? గాంధీ, ప్రధాని మోదీకి పలు ప్రశ్నలు సంధించారు. "ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపానని డొనాల్డ్ ట్రంప్ 29 సార్లు చెప్పారు. ఒకవేళ ఆయన అబద్ధం చెప్పి ఉంటే అదే విషయాన్ని సభకు వచ్చి



ప్రధానిని చెప్పమనండి. ఆయనకు( ప్రధాని మోదీ) ఇందిరాగాంధీలా ధైర్యం ఉంటే సభకు వచ్చి డొనాల్డ్ ట్రంప్ అబద్ధాలు ఆడుతున్నారని చెప్పమనండి. యుద్ధ విమానాలు కోల్పోలేదని చెప్పమనండి. ఇందిరాగాంధీలో 50 శాతం ధైర్యం ఉన్నా ఈ విషయాలన్నీ సభలో చెప్పమనండి." అని అడిగారు.

# భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన అమెరికా

మొదటి పేజి తరువాయి

### భారత్?కు జరిమానా

భారత్?, రష్యాతో వాణిజ్యం చేయడంపై ట్రంప్ తన అక్కసు వెళ్లగక్కారు. రష్యా నుంచి భారత్? చాలా వరకు సైనిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేస్తున్న దేశాల్లో చైనా, భారత్ ఉన్నాయని తెలిపారు. ఓ వైపు ఉక్రెయిన్‌లో రష్యా చేస్తున్న దాడుల్లో మరణాలను అడ్డుకోవాలని అందరూ చూస్తుంటే భారత్ మాత్రం రష్యా నుంచి కొనుగోళ్లు చేస్తోందని చెప్పారు. ఇది ఏ మాత్రం మంచిది కాదన్న ట్రంప్ ఇందువల్లనే అమెరికాలోకి దిగుమతయ్యే భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు చెప్పారు. రష్యాతో భారత్ వాణిజ్యం కారణంగా పెనాల్టీ కూడా విధించనున్నట్టు ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ట్రంప్ తాజా టారిఫ్స్?పై ఇండియా నుంచి ఇంకా ఎలాంటి ప్రతిస్పందిన రాలేదు. వచ్చే నెల యూఎస్ బృందం భారత్?కు రానుంది. 6వ విడత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించనుంది. ఈలోగానే ట్రంప్ భారత్?పై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. గతవారం ఇరుదేశాల మధ్య 5వ రౌండ్ చర్చలు వాషింగ్టన్?లో జరిగాయి. భారత్? ప్రత్యేక కార్యదర్శి



(డిపార్ట్?మెంట్ ఆఫ్ కామర్స్?) రాజేశ్ అగర్వాల్?, దక్షిణ, మధ్య ఆసియా అసిస్టెంట్? యూఎస్ వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్? ఈ చర్చలు జరిపారు. ఆగస్టు 1కి ముందే తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకోవాలనే లక్ష్యంతో ఇరుపక్షాలు ఈ చర్చలు జరిపాయి.

### టారిఫ్ వార్

అమెరికాలో ట్రంప్ రెండోసారి అధికారంలో వచ్చాక అమెరికా దిగుమతులపై ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌లపై దృష్టి పెట్టారు. ఏప్రిల్ 2న అన్ని దేశాలపై ప్రతీకార సుంకాల మోత మోగించారు. ఆయా దేశాలు అమెరికాపై విధిస్తున్న సుంకాల్లో 50 శాతం విధించారు. భారత్‌పై 26 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు ఆ సమయంలో ప్రకటించారు. అనంతరం ఆయా దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చునేందుకు 90 రోజుల పాటు తాత్కాలికంగా వాయిదా వేశారు. అప్పటిదాకా అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించారు. అనంతరం ఆ గడువు ముగియడంతో ఆగస్టు 1 వరకు పొడిగించారు.


### వ్యాపారం పెరిగింది కానీ!

ఈ ఏడాది సెప్టెంబర్?-అక్టోబర్? నాటికి ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) మొదటి దశను పూర్తి చేయాలని ఇండియా, అమెరికా చూస్తున్నాయి. అంతకంటే ముందు మధ్యంతర వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమెరికాకు భారత్? ఎగుమతులు 22.8 శాతం పెరిగి 25.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మరోవైపు అమెరికా నుంచి భారత్ చేసుకుంటున్న దిగుమతులు 11.68 శాతం పెరిగి 12.86 బిలియన్ డాలర్లకు చేరాయి. కానీ తాజాగా ట్రంప్ భారత్?పై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం.

# నింగిలోకి దూసుకెళ్లిన " రాకెట్

మొదటి పేజి తరువాయి

ఇకపోతే ' ఉపగ్రహం అంతరిక్షం నుంచి భూమిపై ఒక సెంటీమీటరు కంటే తక్కువ వైశాల్యాన్ని కూడా హైరిజల్యూషన్?లో? చిత్రాలు తీయగలదు. ఇది రోజుకు 14 సార్లు భూమిని చుట్టుముడుతుంది. ఇది భూ ఉపరితంపై ప్రతి కదలిక లేదా మార్పును ప్రతి 12 రోజులకు రెండుసార్లు స్కాన్ చేస్తుంది. ఈ మిషన్ ద్వారా భూ ఉపరితల మార్పులకు కారణాలను కనుగొనవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. సంయుక్త భూ పరిశోధన మిషన్ కోసం ఈ ' అంటే సింథటిక్ ఎపర్చర్ రాడార్?ను భారత్, అమెరికా కలిసి అభివృద్ధి చేశాయి. ఈ రెండు దేశాల అంతరిక్ష సంస్థలు నాసా, ఇస్రో పేరు కలిసివచ్చేలా ఈ వ్యవస్థకు ఆ పేరు పెట్టారు. ఈ మిషన్ బడ్జెట్ దాదాపు రూ.12,500 కోట్లు కావడం గమనార్హం. శాటిలైట్ ప్రత్యేక ఫీచర్లు: ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి డ్యూయెల్- ఫ్రీక్వెన్సీ రాడార్?తో భూమిని పరిశీలించే ఉపగ్రహం. అంటే ఈ శాటిలైట్ డ్యూయెల్ రాడార్ సిస్టమ్?ను కలిగి ఉంది. దీనిలో బ్యాండ్, -బ్యాండ్ కలిసి పనిచేసి సమాచారాన్ని అందిస్తాయి. ఈ రెండూ 12 మీటర్ల అన్‌ఫర్లబుల్ మెష్ రిఫ్లెక్టర్ యాంటెన్నాను ఉపయోగిస్తాయి. ఇది మాడిఫై చేసన శాటిలైట్? బస్?తో ఇంటిగ్రేట్ అయి ఉంటుంది. ' మొదటిసారిగా టెక్నాలజీని ఉపయోగించి 242 కిలోమీటర్ల విస్తీర్ణంలో, అధిక స్పేషియల్ రిజల్యూషన్‌తో భూమిని పరిశీలిస్తుంది. ఇది ఆధునిక రాడార్ ఇమేజింగ్ ద్వారా అంతరిక్షం నుంచి భూ ఉపరితలాన్ని చాలా స్పష్టంగా చూడగలదు. సింపుల్?గా చెప్పాలంటే



ఈ శాటిలైట్ ఎక్కడో ఆకాశం నుంచి సెంటీమీటర్ స్థాయిలో భూమిపై కదలికలను పసిగట్టి దానిని 3 రూపంలో చూపిస్తుంది. ఈ ఉపగ్రహం మొత్తం భూగోళాన్ని స్కాన్ చేసి 12 రోజుల వ్యవధిలో అన్ని వాతావరణ, పగలు రాత్రి డేటాను అందిస్తుంది. ఈ శాటిలైట్ ప్రత్యేకత దాని అధునాతన సాంకేతికత మాత్రమే కాదు. ఇది వ్యవసాయం, వరద ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు అలాగే వాతావరణ మార్పుల గురించి చాలా ముఖ్యమైన సమాచారాన్ని అంతరిక్షం నుంచి భూమిపై ఉన్న ప్రజలతో పంచుకుంటుంది. " శాటిలైన్? నుంచి పొందిన డేటా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలకు ఫ్రీగా అందుబాటులో ఉంటుంది. దీని ద్వారా లభించిన డేటాను ఎవరూ సులభంగా దొంగిలించలేని విధంగా %హీూూా% దాన్ని క్లౌడ్‌లో స్టోర్ చేస్తుంది. దీని లక్ష్యం?: ఈ శాటిలైట్ సూర్య-సమకాలిక కక్ష్య నుంచి అడవులు, మైదానాలు, కొండచరియలు, పంటలు, పర్వతాలు, మంచు ప్రాంతాల ప్రతి కదలిక లేదా మార్పును క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తుంది. తద్వారా ఇది భూమిపై జరిగే మార్పులను గమనించడానికి, విపత్తులను అంచనా వేయడంలో శాస్త్రవేత్తలకు ఉపయోగపడుతుంది. భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు, కొండచరియలు విరిగిపడటం, వరదలు, భూమి కుంగిపోవడం వంటి ప్రకృతి వైపరీత్యాలను పర్యవేక్షించడంలో, అర్థం చేసుకోవడంలో శాస్త్రవేత్తలకు సహాయం చేయడమే ఈ మిషన్ లక్ష్యం.

# అప్పటివరకూ పాక్‌కు సింధూ జలాలు ఇవ్వం..

మొదటి పేజి తరువాయి

పై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టుగా నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన పునరుద్ఘాటించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు. 'నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం' అని జైశంకర్ చెప్పారు. అప్పటి నెహ్రూ ప్రపంచం శాంతి కోసం కాకుండా బుజ్జగింపు విధానాలతో సింధూ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారని తప్పుపట్టారు. మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది ఇవాళ్ల గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ చెప్పారు. ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్క్ ద్వారా పాకిస్థాన్‌పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం లేకున్నా లష్కరే తొయిబా ప్రాక్సీ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)పై ఆంక్షలు విధించేందుకు యూఎన్‌ను ఒప్పించగలిగిందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తనపనేనంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకోవడాన్ని మంత్రి గుర్తు చేశారు.

### కాల్పుల విరమణలో మూడో పార్టీ జోక్యం లేదు

ఆపరేషన్ సింధూర్ జరుగుతుండగా పాకిస్థాన్‌తో కాల్పుల విరమణకు భారత్ అంగీకరించడం వెనుక థర్డ్ పార్టీ ప్రమేయం ఏదీ లేదని జైశంకర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్‌ను నిలపేయడం వెనుక ఎలాంటి వాణిజ్య కారణాలు కూడా లేవన్నారు. ఏప్రిల్ 22 -



జూన్ 16 మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని పేర్కొన్నారు. క్రాస్-బోర్డర్ టెర్రరిజాన్ని భారత్ ఎలాంటి పరిస్థితిల్లోనూ సహించేది లేదని, పాక్‌కు గుణపాఠం చెప్పేందుకే ఆపరేషన్ సింధూర్ నిర్వహించామని, పొరుగుదేశం మళ్లీ దాడులకు దిగితే ఆపరేషన్ సింధూర్ కూడా కొనసాగుతుందని హెచ్చరించారు.

# సంపాదకీయం

## జైపాల్ బాటలో రాహుల్ రేవంత్

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మహాత్మా గాంధీ ఆకాశవాణిలో ప్రజలనుద్దేశించి చేసిన ప్రసంగానికి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 1997 నవంబర్ 12న అప్పటి సమాచార ప్రసార శాఖ మంత్రి జైపాల్‌రెడ్డి ఢిల్లీలోని బ్రాడ్ కాస్టింగ్ హౌజ్‌లో ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండు ఫలకాలను జైపాల్‌రెడ్డి తాను ఆవిష్కరించకుండా వాటిని బ్రాడ్ కాస్టింగ్ హౌజ్‌లో పనిచేస్తున్న అట్టడుగున ఉన్న ఇద్దరు సఫాయీ కార్మికులతో ఆవిష్కరింపజేశారు. జైపాల్ ఏ దృక్కోణంతో ఆలోచిస్తారో చెప్పేందుకు ఈ సంఘటన ఒక ఉదాహరణ. తనను తాను మండల్ వాదినని చెప్పుకునే జైపాల్‌రెడ్డి సమాజంలో వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం గురించి తరుచూ మాట్లాడేవారు. 1990 అక్టోబర్ 1న రాజ్యసభలో జైపాల్ చేసిన చరిత్రాత్మక ప్రసంగంలో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించడాన్ని సమర్థిస్తూ బలంగా వాదించారు. 1956లో కాకా కాలేకర్ కమిషన్ నివేదికను కాంగ్రెస్ తిరస్కరించిన విషయాన్ని ఎత్తి చూపిన జైపాల్ ఓబీసీలకు కేవలం 4 శాతం మాత్రమే ఉద్యోగాలు లభిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. కాంగ్రెస్ సామాజిక న్యాయ పంథాను వీడినందువల్లే బీజేపీ ఎదుగుదల జరుగుతోందని ఆయన చివరి రోజుల్లో వాపోయేవారు. 'కులం ఒక సామాజిక వాస్తవం' అని చెప్పేవారు. 'నేను రెడ్డి అయినందువల్ల చాలా లాభాలు పొందాను. నేను కులానికి దూరం కావాలనుకున్నా కులం నన్ను వదిలిపెట్టలేదు' అని ఆయన మరణించడానికి ఏడాది ముందు ఏబీఎన్‌లో నిర్వహించిన 'ఓపెన్ హార్ట్ విత్ ఆర్‌కె' కార్యక్రమంలో నిజాయితీగా అంగీకరించారు. ఏ ఆలోచనా విధానాన్ని జైపాల్‌రెడ్డి ప్రతిపాదించారో అదే ఆలోచనా విధానాన్ని ఇవాళ కాంగ్రెస్ అందుకునేందుకు ప్రయత్నం చేస్తోంది. జైపాల్‌రెడ్డిని మేధావిగా పరిగణించిన రాహుల్ తరచు ఆయనతో పలు అంశాలపై చర్చలు జరిపేవారు. అయితే జైపాల్ ఆలోచనల్ని ఆయన అమలులో పెట్టలేదు. తాజాగా రాహుల్ అన్నమాటల్ని వింటుంటే తనను తాను ఆత్మావలోకనం చేసుకుంటున్నట్లు అర్థమవుతోంది. 'ఓబీసీలు ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకోవడంలోనూ, వారికోసం చేపట్టాల్సిన చర్యలను గ్రహించడంలోనూ కాంగ్రెస్ విఫలమైనట్లు నాకు అనిపిస్తోంది. ఓబీసీలకు సానుకూలంగా ప్రతిస్పందించకపోవడం వల్లే బీజేపీకి అవకాశం కల్పించామని భావిస్తున్నాను..' అని రాహుల్ కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎంపీల నుద్దేశించి మాట్లాడుతూ అన్నారు. తెలంగాణలో జరిపిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రజంటేషన్ తర్వాత రాహుల్ ఈ ప్రసంగం చేశారు. ఏ జైపాల్‌రెడ్డి చేసిన ఆలోచనలను అర్థం చేసుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందో అదే జైపాల్‌రెడ్డి స్ఫూర్తిని ఆయనకు అత్యంత సమీప బంధువైన రేవంత్‌రెడ్డి కార్యరూపంలో పెట్టేందుకు రాహుల్ పూర్తి ప్రోత్సాహం ఇవ్వడమే కాక తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శంగా ప్రకటించడం ఒక కీలక పరిణామంగా భావించవచ్చు. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే తన స్వంత కులం వారు మెచ్చరని తెలిసినా రేవంత్‌రెడ్డి తన అంచనాలను అధిగమించి కులగణనను శాస్త్రీయంగా, అర్థవంతంగా జరిపించారని రాహుల్ ప్రశంసించారు. జైపాల్ సూచనలు తనలో మెదులుతున్నాయేమో రాహుల్ గత ఒకటి రెండేళ్లుగా అంతర్మథనం చేసుకుంటున్నట్లు కనపడుతోంది. ఈ ఏడాది జనవరిలో ఢిల్లీలో జరిగిన దళిత మేధావుల సదస్సులో ఆయన ప్రసంగిస్తూ 'దళితులు, వెనుకబడిన వర్గాలు, అత్యంత వెనుకబడిన వర్గాల విశ్వాసాన్ని కాంగ్రెస్ చూరగొని ఉంటే బీజేపీ ఎప్పుడూ అధికారంలోకి వచ్చి ఉండేది కాదు..' అని చెప్పారు. వెనుకబడిన, అట్టడుగున ఉన్నవారి ఆందోళనలను సమగ్రంగా అర్థం చేసుకుని నిర్మాణాత్మక పరిష్కారాలను సాధించి ఉంటే వారు తమకు దూరమయ్యేవారు కాదని రాహుల్ అభిప్రాయపడ్డారు. నిజానికి భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ కులాన్ని ఒక ప్రధానాంశంగా భావించలేదు. మండల్ కమిషన్ నివేదికను వీపీ సింగ్ వెలుగులోకి తీసుకువచ్చినప్పుడు దాని ప్రభావాన్ని హరించేలా చేసేందుకు ఆడ్వాణీ నాయకత్వంలో బీజేపీ రథయాత్ర చేపట్టింది.

## యునెస్కోకు వెన్నుపోటు





'సంస్కృతి అనే పదం విన్నప్పుడల్లా నా చేయి తుపాకీ కోసం వెదుకుతుంది' అని జర్మన్ నాటక రచయిత, కవి హెాన్స్ జాట్ విరచిత నాటకంలోని పాత్ర అంటుంది. హెాన్స్ తొమ్మిది దశాబ్దాల క్రితమే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వంటి అధినేతను ఊహించారా అనిపించేలా ఆయన వరస నిర్ణయాలుంటున్నాయి. వచ్చే ఏడాది డిసెంబర్‌తో యునెస్కో నుంచి తప్పుకుంటున్నట్టు చేసిన తాజా ప్రకటన ఆ కోవలోనిదే. రెండో ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ శాంతిని సాధించాలన్న లక్ష్యంలో భాగంగా ఐక్యరాజ్యసమితి ఛత్రఛాయలో ఏర్పడిన అనేకానేక సంస్థల్లో యునెస్కో ఒకటి. విద్య, శాస్త్ర విజ్ఞానం, సంస్కృతి అంశాల్లో ప్రపంచ దేశాల పరస్పర సహకారం కోసం ఆ సంస్థ ఆవిర్భవించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలి, ప్యారిస్ ఒడంబడిక వగైరాల నుంచి ఇప్పటికే అమెరికా తప్పుకుంది. ట్రంప్ ఏలుబడి మొదలయ్యాక దేశంలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయం వంటి అంతర్జాతీయ కీర్తిప్రతిష్ఠలు కలిగిన అగ్రశ్రేణి విద్యాసంస్థకే దిక్కు లేదు గనుక యునెస్కో నుంచి అది తప్పుకోవటం ఆశ్చర్యం కలిగించదు. ట్రంప్ గత ఏలుబడిలో కూడా 2017లో యునెస్కో నుంచి ఆ దేశం నిష్క్రమించింది. అసలు యునెస్కో పుట్టినప్పటి నుంచీ దానితో అమెరికాకు పేచీయే. అక్కడ ఎవరున్నారన్నదాంతో నిమిత్తం లేదు. ప్రపంచంలో గిట్టని ప్రభుత్వాలను కుట్రపూరితంగా కూలదోస్తూ, దారికి రాని దేశాలపై సొంతంగా ఆంక్షలు విధిస్తూ తననే అందరూ అనుసరించాలంటూ ఒత్తిళ్లు తెచ్చే దేశానికి సంస్కృతితో ఏం పని? నిరాయుధ పాలస్తీనియన్ల ఊచకోతకు పాల్పడుతూ, ఆకలితో మాడ్చి చంపుతూ వీరంగం వేస్తున్న ఇజ్రాయెల్‌ను పల్లెత్తు మాట అనకుండా... భారత్%-%పాక్‌లను బెదిరించి యుద్ధం ఆపానని గప్పాలు పోయే ప్రభుత్వానికి విద్యాసంస్థల విలువ, శాస్త్ర విజ్ఞానం అవసరం తెలిసేదెలా? రోనాల్డ్ రీగన్ ఏలుబడిలో 1983లో తొలిసారి యునెస్కో నుంచి ఆ దేశం తప్పుకుంది. ప్రతి అంశాన్నీ యునెస్కో రాజకీయమయం చేస్తున్నదని, పాశ్చాత్య ప్రపంచానికి అది బద్ధ వ్యతిరేకి అని ఆరోపించింది. అటుపై జార్జి డబ్ల్యూ బుష్ వచ్చాక సంస్థ సంస్కరణలు సంతృప్తి కలిగించాయంటూ 2003లో తిరిగి చేరింది. రీగన్, జార్జి బుష్‌లిద్దరూ రిపబ్లికన్లు. డెమాక్రాటిక్ పార్టీ నుంచి అధ్యక్షుడైన బరాక్ ఒబామాకు సైతం యునెస్కో కంటగింపే అయింది. ఐక్యరాజ్యసమితి సభ్య దేశంగా అమెరికా ఇంకా లాంఛనంగా గుర్తించని పాలస్తీనాను యునెస్కోలో చేర్చుకోవటంపై ఆయన గారు ఆగ్రహించి ఆ సంస్థకు చెల్లించాల్సిన విరాళాన్ని నిలిపేశారు. 2023లో బైడెన్ హయాంలో తిరిగిఅందులో చేరినా 60 లక్షల డాలర్ల పైగా బకాయిల్ని చెల్లించనే లేదు. చిత్రమేమంటే బకాయి భారాన్నీ, ఇజ్రాయెల్‌ను దోషిగా చూపుతున్నారని కారణాన్నీ చూపించి ట్రంప్ తన తొలి ఏలు బడిలో దాన్నుంచి తప్పుకున్నారు. ట్రంప్‌కు ముందున్న అధ్యక్షులు నేరుగా చెప్పటానికి మొహ మాటపడ్డారు గానీ...ఇజ్రాయెల్‌ను పల్లెత్తు మాటన్నా, దాని ప్రయోజనాలకు కించిత్తు విఘాతం కలిగినా అమెరికా సహించలేదు. అలాచేస్తే యూదు వ్యతిరేకతగా పరిగణిస్తుంది. హిట్లర్‌హయాంలో యూదుల్ని ఊచకోత కోసిన వైనంపై బహువిధ మాధ్యమాల ద్వారా చైతన్యం కలిగిస్తున్న యునెస్కోపై యూదు వ్యతిరేక ముద్రేయటం అమెరికాకే చెల్లింది. పురావస్తు సంపద సమస్త మానవాళికీ చెందుతుందని, ఆ వారసత్వ సంపదను అపురూపంగా భావించి పరిరక్షించటం మనందరి కర్తవ్యమని 1945లో ఆవిర్భవించినప్పుడే యునెస్కో ప్రకటించింది. 200 దేశాలకు సభ్యత్వం, మరో 12 దేశాలకు సహ సభ్యత్వమిచ్చి 170 దేశాల్లోవున్న 1,248 చరిత్రాత్మక స్థలాలను సంరక్షించటానికి అది కృషి చేస్తోంది. ఇరాక్‌లోని యూఫ్రటీస్ నదీతీరంలో నిర్మితమైన నాలుగువేల ఏళ్లనాటి బాబిలాన్ నగరం, ఈజిప్టులోని క్రీ.పూ. 13 శతాబ్దంలో నిర్మించిన అబూసింబెల్ సూర్య దేవాలుయం, బిహార్‌లోని క్రీ.పూ. మూడో శతాబ్దంనాటి నలందా విశ్వవిద్యా లయ ఆనవాళ్లు, ప్రస్తుత మెక్సికో, గ్వాటెమాలా, ఎల్‌సాల్వెడార్ ప్రాంతాల్లో వ్యాపించిన క్రీ.పూ. 2000నాటి మయన్‌ల సంస్కృతి, తొమ్మిదో శతాబ్దంలో యశోధరపురంగా వెలిగిన ఆంకోర్‌వాట్ లోని అపురూప దేవాలయాలు, ఇంకా... మన తాజ్‌మహల్, తెలంగాణలోని రామప్ప దేవాలయం తదితరాలు అందులో ఉన్నాయి. వాటిలో అమెరికాకు సంబంధించిన చారిత్రక స్థలాలే 26. ఈ వారసత్వ సంపద పరిరక్షణకు నిధులు వెచ్చించటం, ఆ పరిరక్షణకు తోడ్పడే ఉపకరణాల అభివృద్ధి, లోతైన పరిశోధన, వాటికి సంబంధించిన కచ్చితమైన శాస్త్రీయ ఆధారాల సేకరణ, ప్రమాణాలు నిర్దేశించటం వగైరాలు యునెస్కో పనుల్లో అంతర్భాగం. ఇవే కాదు... జీవవైవిధ్య పరిరక్షణ, ప్రామాణిక విద్యనందించటం, అంతరిస్తున్న మాతృభాషలను బతికించటానికి అనువైన చర్యలు తీసుకోవటం, మన దేశంతో సహా ప్రపంచంలో అనేకచోట్ల అణగారిన వర్గాల్లో నైపుణ్యాభివృద్ధివంటివి, అందుకు కృత్రిమ మేధ సాయం తీసుకోవటం యునెస్కో చేపట్టిన పనుల్లో కొన్ని. రేపు అమెరికాతో పాటు దాని మిత్ర దేశాలూ యునెస్కో నుంచి వైదొలగవచ్చు. విరాళాలు ఆగి సంస్థ నిర్వాహణ సంక్షోభంలో పడినా పడొచ్చు. సిబ్బందిని తగ్గించాల్సిరావొచ్చు. ప్రాచీన సంపద పరిరక్షణలో సమస్యలు తలెత్తవచ్చు. రేపటి తరాల భవిష్యత్తుకై కృషిచేస్తున్న సంస్థలు ఆర్థిక ఇబ్బందుల్లో పడటం విచారకరం. ఈ లోటు పూడ్చేందుకు చైనా సాయం అందిస్తామంటోంది. కొందరు నేతల మూర?త్వం కారణంగా యునెస్కో వంటి సంస్థలు కనుమరుగు కాకుండా కాపాడుకోవటం ప్రపంచ పౌరులందరూ బాధ్యతగా భావించినప్పుడే ఇలాంటి బెదిరింపుల బెడద విరగడవుతుంది.

## స్థానికంపై గుబులు.. చేతులెత్తేసిన సర్కార్



రేవంత్ సర్కారుకు స్థానిక సంస్థల ఎన్నికల భయం పట్టుకున్నది. క్షేత్రస్థాయిలో ఆ పార్టీ పరిస్థితి దృష్ట్యా స్థానికంగా భంగపాటు తప్పదని తేలిపోవడంతో రేవంత్ ప్రభుత్వం కుడితిలో పడ్డ ఎలుకలా గిలగిలా కొట్టుకుంటున్నది. అందుకే, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా కదలలేకపోతున్నది. దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న అధిష్ఠానాన్ని చూసి కాంగ్రెస్ కార్యకర్తలకు ఎన్నికల గుబులు పట్టుకున్నది. 2024 జనవరి 31తో గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. అప్పటికే రాష్ట్రంలో రేవంత్ సర్కార్ కొలువుదీరి ఉన్నది. అయితే, గత స్థానిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, సానుభూతిపరులే సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీలుగా, ఎంపీపీలుగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని అన్ని జడ్పీలపై గులాబీ జెండా ఎగిరింది. ఈ నేపథ్యంలో తాజా మాజీ సర్పంచ్‌లను ఇంచార్జిలుగా నియమించేందుకు రేవంత్ ప్రభుత్వం విముఖత చూపింది. గ్రామ కార్యదర్శులకు ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగించింది. అప్పటినుంచి రాష్ట్రంలోని 12 వేల గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ కుర్చీలు బూజుపట్టిపోయాయి. గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్‌కు, ట్రాక్టర్ డీజిల్ ఖర్చులకు కూడా చిల్లి గవ్వ లేని దుస్థితి. దీంతో ఆరుగురు తాజా మాజీ సర్పంచ్‌లు హైకోర్టు మెట్లెక్కారు. ఈ నేపథ్యంలో 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాలని జస్టిస్ టి.రమాదేవి నేతృత్వంలోని ధర్మాసనం 2025 జూన్ 25వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇచ్చింది. ఆ తీర్పులో భాగంగా వార్డులు, మహిళలు సహా ఇతరవర్గాల రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించింది. అందుకు 30 రోజుల గడువు ఇచ్చింది. ఆ గడువు 2025 జూలై 25తో ముగిసింది. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల దిశగా ఒక్క అడుగు ముందుకు వేయలేదు. అందుకు ప్రధాన కారణం స్థానిక ఎన్నికలకు వెళ్తే ఓడిపోతామనే భయమే. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న సీట్లలో అత్యధికం గ్రామీణ ప్రాంతాల్లోనే. మార్పు పేరిట చేసిన మాయ, వారంటీ లేని ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇవ్వడంతో పల్లె ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మారు. కానీ, నమ్మినవాళ్లను తెగనమ్మే కాంగ్రెస్ అధికార పీఠం ఎక్కిన వెంటనే తన బుద్ధిని బయట పెట్టింది. గద్దెనెక్కించిన గ్రామీణులను వంచించింది. కాళేశ్వరాన్ని పండబెట్టి, పంటలను ఎండబెట్టింది. రెండు సీజన్ల రైతు భరోసాను ఎగ్గొట్టింది. రైతు కూలీలు, కౌలు రైతులకు భరోసా లేకుండాపోయింది. వడ్లకు బోనస్ వెక్కిరిస్తున్నది. తెలంగాణ ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. నెలనెలా ఇస్తామన్న రూ.2,500 ఆర్థిక సాయం అటకెక్కింది. తులం బంగారం కాదు కదా, లక్ష కూడా ఇవ్వడం లేదు. పింఛన్లు పెంచలేదు. 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వకుండా, రాజీవ్ యువ వికాసం పేరిట యువతను మరోసారి వంచించారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇండ్ల పేర కమీషన్ల దందా నడుస్తున్నది. ఇలా పల్లె ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నో హామీలలో ఒకటీ అరా తప్ప, అమలుకాలేదు. దాంతో అధికారం చేపట్టిన ఆరు నెలల్లోపే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పల్లె ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను రైతులు, ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. వాస్తవానికి, అధికార పార్టీ తరఫున స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఆశావహుల తాకిడి తీవ్రంగా ఉంటుంది. కానీ, కాంగ్రెస్ పరిస్థితి వేరు. మూడు రంగుల జెండా పట్టుకొని ప్రజల్లోకి వెళ్లేందుకు ఆ పార్టీ కార్యకర్తలే జంకుతున్నారు. అందుకు ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రధాన కారణం. స్థానిక ఎన్నికలకు వెళ్లే ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కూడా సాకుగా చూపుతున్నది. వాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశం కాంగ్రెస్‌కు లేనే లేదు. అందుకే, ప్రామాణికత లేని సర్వేను తప్పుల తడకగా నిర్వహించింది. పారదర్శకత లేని సర్వే, చట్టబద్ధత లేని కమిషన్, న్యాయస్థానాల ముందు నిలవని ఆర్డినెన్స్‌ల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21, 19 (1), (ఏ)లను ఉల్లంఘించింది. ఎస్ఈఈఈపీసీ సర్వే, బూసాని వెంకటేశ్వరరావు కమిషన్ నివేదికలను ఇప్పటివరకు అసెంబ్లీలో టేబుల్ చేయలేదు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని ఎక్స్‌పర్ట్ వర్కింగ్ గ్రూప్ నివేదికను బహిరంగపరచలేదు. స్థానిక సంస్థలు, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే రెండు వేర్వేరు బిల్లులను 2025, మార్చి 25న తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ ద్వారా ఆ బిల్లులను రాష్ట్రపతికి పంపించింది. పలు విషయాల్లో స్పష్టత కోసం ఆ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రపతి తిరిగి పంపించినట్టు తెలుస్తున్నది. అదే నిజమైతే, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అధికారికంగా ప్రకటన ఇవ్వలేదు? రాష్ట్రపతి ఏ విషయాలపై స్పష్టత కోరారు? వాటిని ప్రభుత్వం ఎప్పుడు పొందుపరుస్తుంది? సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, అదేరోజు హడావుడిగా లీగల్ ఒపీనియన్ తీసుకోకుండా ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. ఇదివరకే అసెంబ్లీ ఆమోదించిన అసలైన బిల్లులు రాష్ట్రపతి వద్ద ఉండగానే, అదే అంశంపై ఆర్డినెన్స్ తీసుకురావడం అంటే ఆర్టికల్ 213(1) (ఏ)ను ఉల్లంఘించడమే. ఈ ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించారా లేదా అనే విషయంపైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చినట్టుగా సబ్ క్యాటగరైజేషన్‌ను ఈ ఆర్డినెన్స్‌లో పొందుపరచలేదు. ఇలా ఎన్నో తప్పులను చేసి బీసీ రిజర్వేషన్లు సాకుగా చూపుతూ ఎన్నికలు నిర్వహించకుండా తప్పించుకుంటున్నారు. ఒకవైపు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉండగానే, హడావుడిగా ఆర్డినెన్స్ తీసుకువచ్చిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు మరో నాటకానికి తెరలేపారు. గతంలో బిల్లులను రాష్ట్రపతికి పంపించకుండానే బిల్లుల ఆమోదం కోసమని ఢిల్లీలో ధర్నా డ్రామా చేశారు. ఆ డ్రామాకు కనీసం రాహుల్ కూడా హాజరుకాలేదు. ఇప్పుడు ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించారో, తిరస్కరించారో స్పష్టం చేయకుండా ఢిల్లీలో ఆగస్టు 5, 6, 7వ తేదీల్లో మరో డ్రామాను రక్తి కట్టించేందుకు సిద్ధమయ్యారు. ఒకవైపు ఆర్డినెన్స్ తీసుకువచ్చి, మరోవైపు బిల్లుల ఆమోదం కోసం మళ్లీ ఢిల్లీ టూర్‌కు వెళ్తామనడం విడ్డూరం. రాష్ట్రంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించకుండా, రాష్ట్రపతి, ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకువెళ్లకుండా ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తీసుకువెళ్తామనడం రాజకీయ పబ్బం గడుపుకోవడానికేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నది. మరో మూడేండ్లు మాత్రమే రేవంత్ సర్కార్‌కు సమయం ఉన్నది. చివరి ఏడాది ఎలాగూ అసెంబ్లీ ఎన్నికల హడావుడి ఉంటుంది. మిగిలిన రెండేండ్లలో అయినా గ్రామాలను అభివృద్ధి చేసే పరిస్థితి లేదు. డీజిల్ పోసేందుకు పైసలు లేక గ్రామ కార్యదర్శులు ట్రాక్టర్లను ఉన్నతాధికారులకు అప్పగిస్తున్న దుస్థితి. ఖజానా ఖాళీ అయిందని, లంకె బిందెలు లేవని, అప్పు పుట్టడం లేదని, చెప్పులు ఎత్తుకెళ్లే దొంగలా చూస్తున్నారని చెప్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పుడో చేతులెత్తేశారు. అందుకే, ప్రజల తిట్లు, శాపనార్థాలలో మునిగితేలుతూ, వ్యతిరేకతలో తడిసి ముద్దవుతూ కాంగ్రెస్ మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు స్థానిక ఎన్నికలపై పొంతన లేని ప్రకటనలు ఇస్తూ తప్పించుకొని తిరుగుతున్నారు.

## గూఢచర్య ముప్పు... నివురుగప్పిన నిప్పు!



పహల్గాం ఉగ్రదాడికి సూత్రధారిగా భావిస్తున్న సులేమాన్ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. దీంతో సైన్యానికి భారీ విజయం దక్కినట్లయింది. ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులో చర్చ సాగుతున్నప్పుడే ఈ సమాచారం వెలువడింది. మరోవైపు, అంతర్గత గూఢచర్యం జాతి భద్రతకు ముప్పులా మారుతోంది. ఇటీవల చాలామంది దేశంలో గూఢచర్యానికి పాల్పడుతూ అరెస్టయ్యారు. ఇలాంటి ఆంతరంగిక శత్రువుల విషయంలో సదా అప్రమత్తంగా ఉండాల్సిందే! డబ్బులు ఎరగా వేసి, వలపు వల విసిరి ఉన్నతోద్యోగులు, వ్యాపారులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, విద్యార్థులు వంటి వారెందరినో పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ ఆకర్షిస్తోంది. వారి ద్వారా మనదేశ రహస్య సమాచారాన్ని రాబడుతోంది. ఐఎస్ఐ గూఢచర్య కార్యకలాపాలను విస్తరిస్తోందని, ఉగ్రదాడులకు అనువైన ప్రదేశాల కోసం గాలిస్తోందని, సైనిక సమాచారాన్ని సేకరిస్తోందని ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో జరిగిన అరెస్టులనుబట్టి అర్థమవుతోంది. ఐఎస్ఐ వలలో పడి రక్షణ సిబ్బంది, దౌత్యవేత్తలు, శాస్త్రవేత్తలతో పాటు సామాన్యులూ గూఢచర్యానికి పాల్పడటం ఈ మధ్యకాలంలో మరీ ఎక్కువైంది. దేశంపై ఇలా ముష్కర నీడలు విస్తరిస్తుండటం కలవరపరుస్తోంది. ఈ ప్రమాదాన్ని నిరోధించాలంటే కౌంటర్ ఇంటెలిజెన్స్‌ను బలోపేతం చేసుకోవాలి.

బహుముఖ వ్యూహం

కౌంటర్ ఇంటెలిజెన్స్ అనేది సంప్రదాయ నిఘాకు భిన్నమైంది. గూఢచారులను, ఉగ్రవాదుల నిద్రాణ విభాగాలను(స్లీపర్ సెల్స్‌ను) గుర్తించడం, సమాచార వ్యవస్థను సంరక్షించుకోవడం, చొరబాటుదారులుగా మారే అవకాశం ఉన్నవారిపై నిఘా ఉంచడం ఇందులో భాగం. స్లీపర్ సెల్స్ సభ్యులు జనజీవన స్రవంతిలో కలిసిపోయి సాధారణ జీవితాన్ని గడుపుతూనే ఎన్‌క్రిప్టెడ్ యాప్స్ సాయంతో విదేశాల్లో ఉన్న బాస్‌లతో అనుసంధానమవుతుంటారు. వీరిని గుర్తించడం కష్టం. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో దేశీయంగా పాక్ ప్రాయోజిత గూఢచర్య కార్యకలాపాలపై నిఘాకోసం కౌంటర్ ఇంటెలిజెన్స్‌ను పటిష్ఠం చేసుకోక తప్పదు. అందులో భాగంగానే ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ), రీసెర్చ్ అండ్ అనలసిస్ వింగ్ (రా), డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (డీఐఏ), డిఫెన్స్ సైబర్ ఏజెన్సీ, జాతీయ సాంకేతిక పరిశోధన సంస్థ (ఎన్‌టీఆర్‌వో), కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్-ఇండియా (సీఈఆర్‌టీ-ఇన్), ఎన్ఐఏల సాయంతో కేంద్ర హెూంశాఖ డిజిటల్ నిఘాను పెంచింది. సిబ్బందిని ప్రోత్సహిస్తూ వివిధ దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తోంది. శత్రుమూకలు తమ బలాన్ని పెంచుకోవడానికి సామాజిక మాధ్యమాలను వాడుకోవడం నేడు పెద్ద సవాలుగా మారుతోంది. దీన్ని ఎదుర్కొనేందుకు భారత్ బహుముఖ వ్యూహాలను పాటించాలి. ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలను విస్తరించడంతోపాటు సిబ్బంది శిక్షణ, సైబర్ భద్రత పెంపు, చట్టాల సంస్కరణ, ఉగ్రవాద భావజాల నిర్మూలనపై దృష్టి సారించాలి. అంతేకాకుండా, సైబర్ గూఢచర్యాన్ని గుర్తించడంతోపాటు ప్రమాదకర హ్యాకర్లను కట్టడి చేసి కీలక సమాచారాన్ని పరిరక్షించుకోవడమూ అత్యంత కీలకం. సాధారణ పౌరులు, సైనికోద్యోగుల్లో డిజిటల్ అవగాహనను పెంచాలి. తరచూ శత్రుదేశాల్లో పర్యటించే వారిపైనా కన్నేసి ఉంచాలి. సోషల్ మీడియా వేదికలపై నిఘా ఉంచడం మరో ప్రధానాంశం. ఇందుకోసం కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వాడాలి. ప్రజావేగులకు రక్షణ కల్పించాలి. ఉగ్రవాద భావజాల వ్యాప్తిని నిరోధించే కృషిలో మత పెద్దలు, సామాజిక, విద్యావేత్తలు వంటివారిని భాగస్వాములను చేయాలి. దేశీయంగా అన్ని సంస్థలు పటిష్ఠ సైబర్ భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరం.

ఆధునిక యుద్ధతంత్రంలో భాగాలవి...

ప్రపంచ భద్రత సంక్లిష్టంగా మారుతున్న క్రమంలో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న మెరుగైన విధానాలను ఇండియా అందిపుచ్చుకోవాలి. తద్వారా నిఘా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసుకోవాలి. అమెరికా ఏర్పాటు చేసిన ఉగ్రవాద సంయుక్త టాస్క్‌ఫోర్స్, బ్రిటన్ అనుసరిస్తున్న వ్యూహాల మాదిరిగానే భారత్ సైతం రా, ఐబీ వంటి దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయం సాధించాలి. అమెరికా తరహా వ్యవస్థలతో సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా ముప్పును ముందే గుర్తించే సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. లోపాలకు తావులేని నిఘా సమాచారం కోసం అగ్రరాజ్యం ఎన్ఐపీఆర్‌నెట్, ఎస్ఐపీఆర్‌నెట్ వంటి భద్రతా నెట్‌వర్క్‌లను ఉపయోగిస్తోంది. అమెరికా వాడుతున్న సిగింట్, బ్రిటన్ జీసీహెచ్‌క్యూ,

మరో ఉదయం

గురువారం- 31 - జూలై- 2025

# హడావిడి వద్దు.. ప్రజల నుంచి సమస్యలు తెలుసుకోడమే ముఖ్యం

వారి సమస్యలు తీర్చిన తర్వాత పూలహారాలు వేయించుకుందాం

పార్టీ శ్రేణులకు ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచన

బత్తలపల్లిలో మీ సమస్య-మా బాధ్యతను ప్రారంభించిన శ్రీరామ్

పెద్ద ఎత్తున విజ్ఞప్తులు.. సమస్యలు ఓపిగ్గా విన్న శ్రీరామ్



ధర్మవరం : మనం ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల వద్దకు వెళ్తున్నామని.. అలాంటప్పుడు పూలహారాలు, శాలువాలు వంటి వాటితో హడావుడి చేయవద్దని పార్టీ శ్రేణులకు ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. బత్తలపల్లి మండల కేంద్రంలో ఆయన మీ సమస్య- మాబాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1వ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో పాల్గొనేందుకు వెళ్లగా నాయకులు, స్థానిక ప్రజలు పూలహారాలు వేసేందుకు వచ్చారు. అయితే తాము మీ సమస్యలు తెలుసుకునేందుకు వచ్చామని.. వాటిని పరిష్కరించిన తర్వాతే వీటిని స్వీకరిస్తామన్నారు. ఆ తర్వాత గ్రీవెన్స్ లో పాల్గొని ప్రజల సమస్యలను విన్నారు. ఎక్కువగా నూతన పింఛన్లు, రేషన్ కార్డులు, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ సమస్యలు, తల్లికి వందన అందలేదని వంటి అంశాల గురించి అర్జీలు వచ్చాయి. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి..అది ఎవరి దృష్టికి వెళ్లాలన్నది చూసుకోవాలని నాయకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వాటి గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. అవి మంజూరైన వెంటనే మీ ఇంటి వద్దకే మా నాయకులు తెచ్చి ఇస్తారని చెప్పారు. చాలా మంది శ్రీరామ్ సమాధానంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి సమస్యను నాయకుడే బాధ్యత తీసుకోవాలన్నారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఏడాది పాలన తర్వాత ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలు తెలుసుకుంటున్నామని.. వీటిలో కొన్ని ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాలు ఉన్నాయన్నారు. అలాంటి వాటిని కచ్చితంగా ప్రజల దృష్టికి తీసుకెళ్తామన్నారు. మరికొన్నింటికి స్థానికంగానే పరిష్కారం చూపిస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు...

# హైదరాబాదులో గుర్తించిన ఉమెన్ మిస్సింగ్ కేసు - గండేపల్లి పోలీసులు ...




జగ్గంపేట, : కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఐపీఎస్ జిల్లా వ్యాప్తంగా మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఉమెన్ మరియు గర్ల్స్ మిస్సింగ్ కేసులకు సంబంధించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామానికి చెందిన ఒక వివాహిత మహిళ అనామిక ఈ నెల 18వ తేదీన ఇంటి నుండి కనిపించకుండా పోయిన ఘటనపై గండేపల్లి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదైంది. ఎస్పీ ఆదేశాల మేరకు గండేపల్లి ఎస్ఐ శివనాగబాబు నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేయబడింది. తగిన ఇంటిలిజెన్స్ సేకరణ, సాంకేతిక సహాయంతో అనేక ప్రాంతాల్లో గాలింపు చేపట్టి చివరకు అనామికను హైదరాబాదులో సురక్షితంగా ట్రేస్ చేసి తిరిగి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ గండేపల్లి పోలీసుల చర్యను ప్రశంసించారు. మిస్సింగ్ కేసులపై పోలీసులు తీసుకుంటున్న వేగవంతమైన స్పందన ప్రజల్లో నమ్మకాన్ని కలిగిస్తు%శీ%దని వారు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి

స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి..

బిజెపి శ్రేణులు కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపు



అనంతపురం... : ఆంధ్రప్రదేశ్లో బిజెపి పార్టీ సొంతంగా ఎదగాలని పార్టీని బలోపేతం చేయడానికి అందరం కలిసికట్టుగా కృషి చేయాలని బిజెపి పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పనిచేయాలని బిజెపి నూతన అధ్యక్షులు మాధవ్ పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను మోడీ అమిత్ షా నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని ప్రజల దగ్గరకు వెళ్లి బిజెపి చేసిన అభివృద్ధిని వివరించి పార్టీ బలోపేతం కావాలని అందుకు అడుగులు పడాలని మాధవ్ అన్నారుకార్యకర్తలు ముందు లక్ష్యాన్ని నిర్దేశించారు. స్థానిక ఎన్నికల్లో సాధారణ కార్యకర్తలు అసాధారణ ప్రతిభ ను చూపిస్తూ బిజెపి గెలుపు కోసం పోరాడాలన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్.విస్తృత కార్యకర్తల సమావేశంలో మాధవ్ మాట్లాడుతూ బిజెపి శ్రేణులు ప్రజల ఇంటి తలుపు తట్టి మీ ఇంటికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చారని చెప్పాలన్నారు. నరేంద్ర మోడీ ఏవిధంగా వచ్చారంటే గ్రామాలకు గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్లు వేయడం ద్వారా, రైల్వే స్టేషన్ లు అభివృద్ధి ద్వారా వచ్చారని అదేవిధంగా ప్రతి ఇంటి కి రేషన్ ఉచిత బియ్యం, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులు వద్ద కు, ప్రతి ఇంటి కి గ్యాస్, బ్యాంకు ఖాతాలు ఏర్పాటు ద్వారా ప్రతి ఒక్కరిని నరేంద్ర మోడీ కలిసారన్న విషయం వివరించాలన్నారు. అనంతపురం అభివృద్ధి కి బిజెపి మరింత ప్రయత్నం చేస్తుందన్నారు. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా కిసాన్ రైలు ను అనంతపురం నుండి ప్రారంభించి న విషయం గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం లో ఎన్ డి ఎ అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ అభివృద్ధి ప్రారంభం అయిందన్నారు.కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు వంటి అంశాలు గుర్తు చేశారు

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి.

ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, : ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే, పౌర సరఫరాలు, పి జి ఆర్ ఎస్, చుక్కల భూముల ప్రక్రియ తదితర అంశాలలో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత శాఖఅధికారులనుఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ సెక్టార్, సివిల్ సప్లైయిస్, తదితర అంశాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, డీఎస్ఓ, తహసిల్దార్ లు, ఆర్ఎస్డిటిలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ ముఖ్యంగా నిత్యవసరాలసరుకులపంపిణీ సక్రమంగా జరగాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఉన్న తాసిల్దార్లు సిఎస్డిటీలు తప్పనిసరిగా ఎఫ్ పిషాపులనుతనిఖీచేయాలన్నారు. రీ సర్వే పనులను గడువులోగా పూర్తి చేయాలని, రైల్వే ,నెడ్ క్యాప్ క్యాప్ ప్రాజెక్టులకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు. ఈసందర్భంగా ఇప్పటివరకు జిల్లాలో జరిగిన స్టాక్ పంపిణీ వివరాలనుఅడిగితెలుసుకున్నారు. అలాగే ఎం ఎల్ ఎస్ పాయింట్లను ఆర్డీవోలు తనిఖీ చేయాలని ఆదేశించారు. పి జి ఆర్ఎస్అర్జీలనుఎప్పటికప్పుడు పరిష్కార దిశగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సి బి జి) ప్లాంట్లను ఏర్పాటు చేసే క్రమంలో సంబంధిత శాఖ అధికారులు సమన్వయం చేసుకుని పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని, గుంతకల్లు పుట్లూరు కొందుర్పి ఎల్లనూరు కోడేరు మండలాల్లో ప్లాంట్ లో ఏర్పాటుచేయనున్న నేపథ్యంలో బయోగ్యాస్ ఉత్పత్తి కొరకు అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలని, ఇందులో భాగంగా సోలార్ పవర్ ప్రాజెక్టు లకుసంబంధించి ఆ శాఖ అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ మలోలా,డీఎస్ఓవెంకటేశ్వర్లు , ఎడి సర్వే రూప్లానాయక్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరిటెండెంట్ యోగేశ్వరి దేవి, ఈ సెక్షన్ సూపర్టెండెంట్ రియాజుద్దీన్, నెడ్ క్యాప్ కిషోర్ రెడ్డి ఎన్హెచ్ పిడి తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు మంజూరు చేయిస్తాం.. మంత్రి కొలుసు

బటన్లు నొక్కి.. రాష్ట్రాన్ని అప్పుల

ఊబిలో వదిలేసిన వైసీపీ ప్రభుత్వం..

స్థానిక ఎమ్మెల్యే అమిలినేని తన స్వంత నిధులతో

బీటీపీ కాలువ పనులు చేస్తున్నారు..

రైతులు అందరూ సహకరిస్తే సాగు, తాగు నీరు

అందుతాయి.. ఎమ్మెల్యే అమిలినేని

50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు చేశాం..

నేడు భూమిపూజ కూడా చేశాం..



కళ్యాణదుర్గం : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు కూడా మంజూరు చేస్తామని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.. నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి తో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, పార్టీ పరిశీలకుడు నాగేశ్వర్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల పేరుతో బటన్లు నొక్కి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని నేడు ఆ అప్పుల ఊబి నుంచి బయట పడేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ అనేక దేశాలు తిరిగి పెట్టుబడులు తీసుకువచ్చి ఒక వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ మరో వైపు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారని, గత ఐదేళ్లు రాయలసీమ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రిగా ఉండి కనీసం తాగు సాగునీరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని, లేకేజీ అవుతున్న గేట్ల మరమ్మత్తులు కూడా చేయించలేదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు కేటాయించారని. త్వరలోనే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటాని హామీ ఇచ్చారు..గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం కారణంగా నీటి ప్రాజెక్ట్ లను నిర్వీర్యం చేశారని అందువల్లే బీటీపీ ప్రాజెక్ట్ కూడా అలానే ఆలస్యం అవుతోందని తన స్వంత నిధులతో బీటీపీ కాలువ పనులు చేస్తున్నారని తెలిపారు.. ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాపిరి దగ్గర వరకు నీళ్లు వస్తున్నా మిగిలిన ఒకటిన్నర కిలోమీటర్ కాలువ తవ్వకపోవడంతో చాపిరి చెరువుకు నీళ్లు రాకుండా ఆగిపోయాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు తిరిగి కాలువ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని రైతులు కూడా సహకరిస్తే త్వరలోనే పనులు పూర్తి చేసి చెరువుకు నీళ్లు తీసుకువస్తామన్నారు.. మన ప్రాంతంలో గతంలో జరిగిన అవకతవకల కారణంగా ఎంతో మంది లబ్ది దారులకు ఇల్లు రాకుండా పోతున్నాయని వాటిని మంత్రి గారి ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారికి కూడా లబ్ది పొందేల చూస్తామని తెలిపారు..చాపిరి పంచాయతీకి గతంలో ఒక్క రూపాయి కూడా అభివృద్ధికి నోచుకోలేదని నేడు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు..ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచాం, తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంతమందికి ఇచ్చాం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం, వచ్చే నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నాం, అదే నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వబోతున్నామని తెలిపారు.. రాబోవు రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు..

# తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే చర్యలు తప్పవు....

ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్...

జిల్లా రెవెన్యూ అధికారి మలోలా



అనంతపురం, : తల్లిదండ్రుల పట్లఅనుచితంగా ప్రవర్తించి వారిని ఇబ్బంది పెట్టిన చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటామని, ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్ ద్వారాసమస్యలపరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా రెవెన్యూ అధికారిమలోలాహెచ్చరిం చారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో వయోవృద్ధులు మరియు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు మరియు వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం - 2007 పై అవగాహన మరియు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాలోలా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల సంక్షేమం చట్టం - 2007 మరియు తల్లిదండ్రుల పోషణ సంరక్షణ నియమావళి 2011 పై జిల్లా సీనియర్ సిటిజెన్లు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోజిల్లాఅధికారులకు చట్టంపై అవగాహన మరియు చట్టం అమలుపై దిశా నిర్దేశం చేయడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం వారిని కంటికి రెప్పలా చూసుకోవడం నేర్పుతాయని తెలిపారు. కానీ నేటి సమాజంలో దురదృష్టవశాత్తు మారుతున్న కాలంతో పాటు కొన్ని కుటుంబాల్లో నైతిక విలువలు సైతం మరుగునపడి వృద్ధులు నిర్లక్ష్యానికి ,అగౌరవము తో నిరాదరణకు గురవుతున్నట్లు తెలిపారు. ఇలాంటి దుస్థితిని నివారించడానికి ఈ చట్టం రూపొందించబడిందని తెలియజేశారు. పిల్లలు తమ తల్లిదండ్రులను దైవంతో సమానంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అనేక కష్టాలను ఇబ్బందులను ఎదుర్కొంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను పోషించి ఏ స్వార్థం లేకుండా వారిని పెంచి సమాజంలో గౌరవప్రదంగా ఉండేందుకు తమ జీవితాలను త్యాగం చేసినట్లుగుర్తుంచుకోవాలన్నారు. సరైన అవగాహన రాహిత్యం లేక కొంతమంది పిల్లలు తమ తల్లిదండ్రులను సరిగా చూసుకోకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగంలో అనేక సందర్భాల్లో ఎక్కువగా వృద్ధులైన తల్లిదండ్రులు తమ పిల్లలనుండిరక్షణకల్పించాలని, వేధింపుల నుండి కాపాడాలని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అలాగే కోర్టు ఉత్తర్వులు పోలీసు కేసుల నమోదు లాంటివి ఫిర్యాదులలో పేర్కొంటున్నారని తెలిపారు.కేవలంఆస్తులురాయించుకునేంతవరకు బాగానే ఉండి ఆ తర్వాత తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనితల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు డిఆర్ఓ పేర్కొన్నారు.వృద్ధాప్యం అనేది ఎవరి జీవితంలోనైనా అత్యంత సున్నితమైన దశ అని ఆ సమయంలో వారి చుట్టూ ఉన్న ప్రతిదీ చాలా సున్నితంగామారుతుంది కాబట్టి వారు ఇష్టం లేకపోయినా జీవించడానికి ఇతర కుటుంబ వ్యక్తులపై ఆధారపడి ఉంటారని తెలిపారు. వృద్ధ తల్లిదండ్రులు తమ పిల్లలనుంచి సంరక్షణను కోరుకునేసమయంవచ్చినప్పుడు మంచి ఆరోగ్యాన్ని ఉన్నత జీవనప్రమాణాలనుఅందించాలని అలాగే వారికిఅవసరమైన గౌరవం ,ప్రేమను ఆయా కుటుంబాలలోని పిల్లలు అందించాలని సూచించారు. పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల చూపే ప్రేమ అనురాగాలే భవిష్యత్తు రోజుల్లో మీ పిల్లల నుంచి మీకు వస్తాయన్న విషయాన్ని మరవకూడదని తెలిపారు. తల్లిదండ్రులు వృద్ధులు వయోవృద్ధులను వారి కుటుంబాలు పిల్లలు చూసుకోక పోవడం వారిని మానసికంగా నిర్లక్ష్యంచేయడం శారీరకఆర్థికమద్దతుఇవ్వలేకపోవడం లాంటి ఘటనలు చోటుచేసుకోకుండా గతంలోనే చట్టాలు తయారయ్యాయని తెలిపారు. ప్రస్తుతం సీనియర్ సిటిజన్ సంరక్షణ లేదా రక్షణను తెలిపే చట్టాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని డి ఆర్ ఓ తెలిపారు. చట్టంఅమల్లో భాగంగా జిల్లా స్థాయి కమిటీ పకడ్బందీ చర్యలుతీసుకుని వయోవృద్ధులకు తగిన్యాయంచేయడానికి కృషి చేస్తామని డిఆర్ఓ తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో వయోవృద్ధులు వచ్చినప్పుడు వారిని ఆత్మీయంగా పలకరించి వారిసమస్యలనుపరిష్కరించాలని అదేవిధంగా అన్ని ఆసుపత్రులలో అవసరమైన మేరకు వయోవృద్ధుల ఆరోగ్య సమస్యల ను వైద్య సేవలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, పెన్షన్లు రేషన్ పంపిణీ సందర్భాల్లో కూడా వారిని వీలైనంతగా మానవతా దృక్పథంతో సహకరించాలని డిఆర్ఓ సూచించారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రుల వృద్ధుల సంరక్షణలో ఆయా కుటుంబాలు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మండల స్థాయిలో కూడా అధికారులు వారి హక్కులకు భంగం కలిగించకుండా సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో సీనియర్ సిటిజెన్ల కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు.ఈ సమావేశంలో అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ, ఎం హెచ్ వో ఈ బి దేవి, సీనియర్ అడ్వకేట్ నల్లప్ప, వివిధ శాఖలకు చెందిన అధికారులు పలువురు సీనియర్ సిటిజెన్లు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)

సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్.

సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా క్రొత్త పరిశ్రమల స్థాపన.

పెండింగ్ అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించండి



పుట్టపర్తి, : జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు.పరిశ్రమల ప్రమోషన్ కు సంబంధించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా క్రొత్తగా పరిశ్రమల స్థాపన కై వచ్చిన అనుమతులను సమీక్షించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించి రాయితీలను మంజూరు చేయడం జరిగింది. పెట్టుబడి రాయితీ కింద 1 యూనిట్ కు రూ. 120 లక్షలు, వడ్డీ రాయితీ కింద 4 యూనిట్లకు రూ.11.91 లక్షలు మరియు విద్యుత్ రాయితీ కింద 1 యూనిట్ కు రూ. 51,950 మంజూరు చేశారు. జిల్లా లో ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యములో ర్యాంప్ పతకము ద్వారా వివిధ అవగాహన సదస్సులను విజయవంతగా నిర్వయించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జె. నాగరాజ , జిల్లా ఫ్యాక్టరీల అధికారి రాధాకృష్ణ, ఏపీఐఐసీ జెడ్ ఎం, విద్యుత్ శాఖ ఏ ఈ, ఏపీ ఎస్ ఎఫ్ సి బ్రాంచ్ మేనేజర్ అన్సారీ, జిల్లా కల్యుషనివారణ అధికారి, డిక్కీ జోనల్ ప్రతినిధి కోలా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# బాబు మాటలు..గాలి మూటలు

సీఎం చంద్రబాబుపై ఉభయ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మండిపాటు



అనంతపురం : అనంతపురం టీవీ టవర్ సమీపంలోని ఎస్.జె.ఆర్ ఫంక్షన్ హాలులో బుధవారం నిర్వహించిన రాప్తాడు నియోజకవర్గ స్థాయి "బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ" విస్తృత స్థాయి సమావేశంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. ఓటు కోసం అపద్ధపు హామీల మేనిఫెస్టోని రాష్ట్ర ప్రజలకు ప్రకటించి, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలం గడుస్తున్నా, ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని పట్టించుకోకుండా, హామీలను నెరవేర్చకుండా, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని తెలియజేశారు. కానీ గత ప్రభుత్వంలో జగనన్న సంక్షేమ క్యాలెండర్ ప్రకారం, చెప్పిన పథకాన్ని, చెప్పిన తేదీకి అమలు చేస్తూ, నేరుగా లబ్దిదారుల ఖాతాలకు బటన్ నొక్కి నగదు జమ చేసేవారు. ప్రస్తుతం రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఉద్యోగులకు అందవలసిన బకాయిలు అందడం లేదని, రైతన్నలకు, మహిళలకు, విద్యార్థులకు, కర్షక-కార్మిక సోదరులకు, ఇలా ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగడం లేదని తెలియజేసారు. నియోజక వర్గ స్థాయిలో ప్రతి వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జగనన్న హయాం లో జరిగిన సంక్షేమాన్ని- అభివృద్ధిని, ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న మోసాన్ని ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలి - -నాయిని రాజేందర్ రెడ్డి...



కామారెడ్డి, : బుధవారం నాడు హైదరాబాద్ నగరంలోని వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విషయాలపై చర్చలు జరిపారు. పార్టీ అభివృద్ధి కార్యకర్తల దిశాగా నిర్దేశం, ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన పెంచే విధంగా కృషి చేయాలని నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి నేత తన స్థాయికి మించి కృషి చేయాలని, అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వరంగల్ వేస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. వీటితోపాటు కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఆరా తీశారని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గాల అభివృద్ధి, సమీక్షలు నిర్వహించి, నాయకులతో సన్నిహిత సంబంధాలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చేయాలన్న లక్ష్యం తన ముందున్న టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కామారెడ్డిలో గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

## 24వ డివిజన్లో రేషన్ కార్డు పంపిణీ చేసిన -కార్పొరేటర్ కమర్తపు మురళి





ఖమ్మం జిల్లా బ్యూరో : ఖమ్మం : సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి ఆధ్వర్యంలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ కార్డు అనేది ఒక వరం లాంటిదని,గత ప్రభుత్వం ఇవ్వలేని రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని అభివృద్ధిలో, సంక్షేమంలో ఈ ప్రభుత్వం ముందుందని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో ఖమ్మం నియోజవర్గంలో దాదాపు పదివేల రేషన్ కార్డు మంజూరు అయ్యాయని దీంతోపాటు అర్హులైన వారికి ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వంలో పేద ప్రజలు రేషన్ కార్డు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు పొందిన ప్రతి ఒక్కరు సంతోషంగా హర్షం వ్యక్తం చేశారు. రేషన్ కార్డు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని దీనివల్ల సంక్షేమ ఫలాలు లభిస్తాయని కావున రేషన్ కార్డు లేనివాళ్లు ప్రతి ఒక్కరూ అప్లై చేసుకుని కార్డును పొందాలని సూచించారు.ప్రతి ఒక్క పేద,నిరుపేద ప్రజలు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి తుమ్మలకు రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

**ఈ కార్యక్రమంలో గంగిశెట్టి శ్రీనివాస్,**

షేక్ గౌస్ ,రేఖ లక్ష్మణ్, వరద వెంకన్న ,పొలురి నాగార్జున,సురపానేని సురేష్,సురపానేని రవీందర్,మహేష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రేఖ భార్గవి,మరికంటి అనూష,పొనుగోటి స్వప్న,యలమద్ది లక్ష్మి, జోయ మరియు డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

ఖమ్మం జిల్లా బ్యూరో : ఖమ్మం: టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రస్తుతం విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్లో తక్షణ ప్రవేశాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. సునీత తెలిపారు. ఖాళీగా ఉన్న ఎంపీసీ, బైపిసి గ్రూపుల్లో ఎంపికైన వారికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి,ఈనెల 31న ఉదయం 9 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు అసలు ధ్రువీకరణ పత్రాలు , మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,మూడు సెట్లు జిరాక్సులతో టేకులపల్లి గురుకుల సాంఘిక సంక్షేమ కళాశాల నందు హాజరుకావాలని తెలిపారు అదేరోజు సాయంత్రం నాలుగు గంటలకు అర్హుల జాబితా ప్రదర్శిస్తామని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆదరణ



ఖమ్మం జిల్లా బ్యూరో : ఖమ్మం జిల్లా,ఏదులాపురం మున్సిపాలిటీ : ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం ఒక నిజమైన ప్రజానాయకుడి లక్షణమని మరోసారి చాటారు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.. ఇటీవల పలు కారణాలతో మృతిచెందిన కుటుంబాలకు తోడుగా నిలుస్తూ బుధవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని టెంపుల్ సిటీ, వరంగల్ క్రాస్ రోడ్డు, వెంకటగిరి, గుదిమళ్ళ, తెల్దారుపల్లి, మద్దులపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, నాయుడుపేట ప్రాంతాల నుంచి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... "ప్రజా సమస్యలతో పాటు వారి వ్యక్తిగత దుఃఖసమయంలోనూ ప్రజలతో నిలబడటం పొంగులేటి ప్రత్యేకత అని, ఆయన ప్రేరణతో పీఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఈ సాయం తమకు తాత్కాలికంగా ఓదార్పునిచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## సాంఘిక సంక్షేమ గురుకులంలో ఆకస్మిక తనిఖీ -ఎంపీడీఓ కిషోర్



ఖమ్మం జిల్లా బ్యూరో : ఖమ్మం జిల్లా,మధిర నియోజకవర్గం: మధిర మండలం కృష్ణాపురంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/ కళాశాల,ముదిగొండ నందు ఈ రోజు ఆకస్మిక తనిఖీ జరిగింది. ముదిగొండ మండలం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ కిషోర్ ఈ రోజు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఆయన కళాశాలను నిశితంగా పరిశీలించి అన్ని కోణాలలో తనిఖీ చేయడం జరిగినది. పరిశుభ్రం, వైద్య సదుపాయాలు మరియు ఆహార విషయాల గురించి విద్యార్థులతో మాట్లాడి ఆరా తీశారు. వివిధ విషయాలలో సంబంధిత కాంట్రాక్టర్లను సమాచారం అడిగి తెలుసుకుని మరికొన్ని సూచనలు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కనగాల శ్రీనివాస్ రావుతో మాట్లాడుతూ, విద్యార్థుల విషయంలో సిబ్బంది పూర్తి అప్రమత్తత కలిగి ఉండాలని, ప్రభుత్వం గురుకులాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అనేక సదుపాయాలు కల్పిస్తుండగా వాటిని పూర్తిగా విద్యార్థులకు అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజలు,టీచర్లు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# నెల నెలా వెన్నెల 8వ వార్షికోత్సవ సంబరాలు ఆగస్టు 7,8,9,10



ఖమ్మం జిల్లా బ్యూరో :ఖమ్మం :నెల నెలా వెన్నెల 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆగస్టు 7,8,9,10 తేదీలలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిజేయుటకు సంతోషిస్తున్నాము. ఖమ్మం జిల్లా కళారంగ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ స్థాయిలో ఒక మూడు భిన్నమార్గాలలో ప్రయాణం చేసే కళా సంస్థలు ఒకేచోట ఎటువంటి ప్రయోజనాలు ఆశించకుండా ఖమ్మం కళాభిమానులను గత 8 సంవత్సరాలుగా పండు వెన్నెల్లో పరవశింపజేస్తున్న అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ (ఆర్ఖ్) ఖమ్మం కళా పరిషత్, ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీలు అవిశ్రాంత శ్రామికులు అనడంలో అతిశయోక్తి లేదు. నెల నెలా వెన్నెల 2007లో రంగస్థల వేదిక ఒకటి ఏర్పాటు చేయాలని అనేక మంది కళాపోషకులు, కళాకారులు, కళాభిమానులు, మేధావులు మేధో మధనం చేసి దానికి మన ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రం కేంద్రంగా నడపాలని నాటి ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అప్పటి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ. ఎస్. కుమార్, కె. దేవేంద్రలు భుజానికేసుకుని జిల్లా కమిటీ సభ్యుల సహకారంతో భక్తరామదాసు కళాక్షేత్రంలో కనీస సౌకర్యాలు కూడా లేని అత్యంత దయనీయమైన పరిస్థితులలో తమశక్తికి మించి ఆర్థిక భారంతో కొన్ని నెలల పాటు ప్రయాణించి ఆగిపోవాల్సి వచ్చింది. ఖమ్మం కళా రంగంలో లెజెండ్స్ రంగస్థలం, సినిమా ఇలా రెండింటినీ సమన్వయం చేసి ఖమ్మం కళా రంగంలో పెద్దదిక్కుగా అండగా నిలుస్తూ కళాకారులను ఆదుకుంటూ దారి చూపుతున్న ఖమ్మం కళా పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు వి.వి. అప్పారావు, డాక్టర్ నాగబత్తిని రవిల ఆధ్వర్యంలో ఆగిపోయిన వెన్నెలను మళ్ళీ వెలిగించారు. అధిక మొత్తంలో ఆర్థికభారం మోస్తూ నడిపించారు. ప్రేక్షకాదరణ లేక కార్యకర్తల బలం లేక వారు కూడా ఆగిపోయిన పరిస్థితి. ఇట్టి నేపథ్యంలో మెప్పుకోసంకాదు, మార్పు కోసం,రేపటి మంచి కోసం అనే నినాదాలతో అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళాసాంస్కృతిక సంస్థ (ఆర్ఖ్)ను 2015లో ఏర్పాటుచేసి అధ్యక్ష కార్యదర్శులుగా పన్నాల మధుసూధన్రెడ్డి, అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్లు నెల నెలా వెన్నెలలో ప్రజానాట్యమండలి, ఖమ్మం కళాపరిషత్లను సమన్వయం చేసి వారి సహకారంతో త్రివేణీ సంఘమంలాగా ఆర్థిక లోటు లేకుండా ఖమ్మం కళాపరిషత్ చూస్తుండగా, కార్యక్రమ నిర్వహణలో మెరికల్లాంటి కార్యకర్తల బలం కలిగిన ప్రజానాట్యమండలి సహకారంతో నడుస్తుండగా మధు సూదన్రెడ్డి మరణానంతరం ఆ స్థానంలో మోటమర్రి జగన్మోహన్రావుని అధ్యక్షులుగా తీసుకోవడం జరిగింది. ఒక కరోనా సమయంలో మినహాయిస్తే ఏ నెలకూడా ఆగకుండా 119 నాటిక ప్రదర్శనలు 96 నెలలపాటు నిర్వహించిన సంగతి మీ అందరికీ విధితమే. వీటితో పాటు ఒక ఐదు నెలలుగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం దాశరథి థియేటర్ హైదరాబాద్ వారి సహకారంతో లఘు చిత్రాల ప్రదర్శన కూడా అదనంగా నిర్వహిస్తూ స్థానికంగా ఉన్న అన్ని రకాల కళారూపాలను ప్రతి నెల ఏదో ఒక ప్రక్రియకు అంటే కూచిపూడి, జానపదం, భరతనాట్యం అంతరించిపోతున్న ఒగ్గుకథ,ఆది జాంబవుని కథ,జాంబవ పురాణం కళారీతుల్ని ఖమ్మం ప్రేక్షకులకు అందిస్తూ అన్ని రకాల గాయనీ గాయకులను ప్రోత్సహిస్తూ సభూతో నభవిష్యత్ అన్నచందంగా దూసుకుపోతున్నది నెల నెలా వెన్నెల. ఇందుకు భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం మా వెన్నంటే ఉండి ఆర్థిక, హార్దిక సహకారం అందిస్తున్నారు. పరుచూరి పరిషత్తు విజయవంతంగా నిర్వహించిన అనుభవంతో వార్షికోత్సవం సందర్భంగా పరిషత్తు నిర్వహించాలని తలపించి గత సంవత్సరం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలను నిర్వహిస్తున్నాము.సభూతో నభవిష్యత్ అన్నచందంగా దూసుకుపోతున్నది నెల నెలా వెన్నెల. ఇందుకు భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం మా వెన్నంటే ఉండి ఆర్థిక,హార్దిక సహకారం అందిస్తున్నారు. పరుచూరి పరిషత్తు విజయవంతంగా నిర్వహించిన అనుభవంతో వార్షికోత్సవం సందర్భంగా పరిషత్తు నిర్వహించాలని తలపించి గత సంవత్సరం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలను నిర్వహిస్తున్నాము. గత సంవత్సరం మూడు రోజుల పాటు నిర్వహించాము. ఈ సంవత్సరం ఆగష్టు7,8, 9,10 తేదీలలో నిర్వహించబోతున్నాము.ఈ పరిషత్ నిర్వహణ చాలా ఖర్చు,శ్రమతో కూడుకున్నది. దీనికి ప్రత్యేకంగా మరికొంతమంది పెద్దలను కలుపుకొని పరిషత్ నెల నెలా వెన్నెల చీఫ్ ప్యాట్రన్స్ డా.నాగబత్తిని రవి, మొగిలి శ్రీనివాసరెడ్డి, కురువెళ్ళ ప్రవీణ్,డా. వేల్పుల విజేత, తుళ్ళూరి కోటేశ్వరరావు, బైరు హరినాథబాబులు ఈ నాటిక పోటీలను విజయవంతానికై గొప్ప సహకారం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి విశాల హృదయంతో ప్రతి నెలా నెల నెలా వెన్నెల ప్రేక్షకులకు తేనీటి విందుని మరియు ఈ పరిషత్ సందర్భంగా కళాకారులు, కార్యకర్తలకు భోజనం, వసతి సౌకర్యాలను కల్పిస్తూ తమ కళా హృదయాన్ని చాటుకున్నారు. నిర్వాహక టీం అద్భుతమైన ఇతివృత్తాలతోకూడిన నాటికలను ఎంపిక చేస్తూ ఖమ్మం (ప్రేక్షకులకు కనువిందు చేస్తూ ఆలోచింపజేస్తూ ముందుకు సాగుతన్నది. ఖమ్మం రాజకీయ, వ్యాపార,సినీ,వివిధ రంగాలకు చ:టెందిన ఎందరో మహానుభావులు తమ సహాయ సహకారాలు ఆర్థికంగా,హార్థికంగా అందిస్తూ పెద్ద మనస్సు చేసుకొని మన ఖమ్మం గుమ్మాన్ని కళల గుమ్మంగా తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్న అందరికీ ఇంతటి విజయానికి వెలకట్టలేని ప్రోత్సాహం అందిస్తున్న ప్రేక్షకులకు హృదయపూర్వక వెన్నెలాభివందనాలు తెల్పుకుంటున్నాము. ఈ ప్రెస్మీట్లో నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, కొత్తూరు దేవేంద్ర, చీఫ్ ప్యాట్రన్స్ డా. నాగబత్తిని రవి, కురువెళ్ళ ప్రవీణ్,డా. వేల్పుల విజేత,వేముల సదానంద్,నందిగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వార్షికోత్సవ సంచికను నిర్వాహకులు విడుదలచేశారు..

# అభివృద్ధి పనుల భూ సేకరణ స్పీడ్ అప్ చేయాలి..

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు కేటాయించే లే-ఔట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

-రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం పర్యాటక శాఖకు బదిలీ చేయాలి

-కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం,జాతీయ రహదారులు,ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అభివృద్ధి పనుల భూసేకరణ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం జిల్లా బ్యూరో : ఖమ్మం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ స్పీడ్ అప్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం,జాతీయ రహదారులు,ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అభివృద్ధి పనుల భూ సేకరణ అంశాలపై బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, అవసరమైన భూ సేకరణ తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు.హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని,ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ప్రత్యామ్నా యంగా వైద్య కళాశాల సమీపంలో ప్లాట్ లను ఇస్తున్నామని, అక్కడే హై వే కూడా వస్తుందని, మంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పట్టాల పంపిణీ తరువాత వెంటనే పర్యాటక శాఖకు స్థలం బదలాయించాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జాతీయ రహదారుల ఎంట్రీ, ఎగ్జిట్,సర్వీస్ రోడ్ల నిర్మాణం జరగాలని అన్నారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు,ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, నేషనల్ హైవే మేనేజర్ దివ్య,ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సైదులు,రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



# అధిక దిగుబడి... రైతుకు రాబడి!

దేశంలో ఉద్యానరంగ ఉత్పత్తులు 2024-25లో రికార్డు స్థాయిలో 36.77 కోట్ల టన్నులకు చేరుకున్నాయి. తక్కువ కాలంలో అధిక దిగుబడినిచ్చే ఈ పంటల వైపు అన్నదాతలు మొగ్గు చూపుతున్నారు. ఆహారధాన్యాల సాగులో ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కారాన్ని ఉద్యాన పంటలు చూపుతుండటంతో వాటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలూ ప్రోత్సహిస్తున్నాయి. దేశంలో ఉద్యాన పంటల సాగు 2023-24తో పోలిస్తే నిరుడు3.7శాతం వృద్ధి సాధించింది. వరి, గోధుమ, పత్తి వంటి వ్యవసాయ ఉత్పత్తుల కంటే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పూల దిగుబడి 2.5కోట్ల టన్నులు అధికంగా నమోదైంది. ఈ పంటల సాగు విస్తీర్ణం ఒక ఏడాదిలోనే 290.86 లక్షల హెక్టార్ల నుంచి 292.67 లక్షల హెక్టార్లకు పెరిగిందని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ ఇటీవల నివేదించింది. ప్రస్తుతం దేశంలో ఉద్యాన రంగం... ఉపాధి అవకాశాలు, ఎగుమతుల పరంగా దేశ ఆర్థిక వ్యవస్థకు సహకరిస్తోంది. వ్యవసాయ ఉత్పత్తుల స్థూల విలువలో 33శాతం వాటాతో ఇది క్రమేపీ ఆర్థిక రంగానికి చోదకశక్తిగా ఎదుగుతోంది.

### అన్ని విధాలా లాభాలు

భారత్ ప్రపంచంలో పండ్లు, కూరగాయల రెండో అతిపెద్ద ఉత్పత్తిదారు. అరటి, మామిడి, బొప్పాయి, ఉల్లిపాయలు, అల్లం, బెండకాయలు, సుగంధ ద్రవ్యాలు, కొబ్బరి, జీడిపప్పుల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. 2024-25లో మామిడి, అరటి సహా పండ్ల ఉత్పత్తి 1,145.10 లక్షల టన్నులు. అంతకుముందు సంవత్సరం కంటే ఇది 1.36 శాతం అధికం. కూరగాయల దిగుబడి ఆరు శాతం పెరుగుదలతో 2,196.74 లక్షల టన్నులకు చేరుకుంది. బంగాళాదుంపల ఉత్పత్తి 26శాతం అధికమై 60.17 లక్షల టన్నులకు ఎగబాకింది. ఉల్లిగడ్డల ఉత్పత్తి 5.46శాతం పెరిగి 57.05 లక్షల టన్నులకు చేరుకుంది. వరి వంటి సంప్రదాయ పంటలకు 120 రోజుల సాగు కాలం కాగా, ఒక ఎకరానికి నెలకు సగటున రూ.3-4వేల విలువైన దిగుబడే దక్కుతుంది. దానితో పోలిస్తే ఉద్యాన పంటల ఉత్పాదకత చాలా ఎక్కువ. ఒక రైతు కూరగాయలు పండిస్తే 40 రోజుల పంట కాలంలో నెలకు రూ.13-15వేల వరకు ఆదాయం వస్తోంది. ఎగుమతుల ద్వారా దేశానికి విదేశ మారక ద్రవ్యమూ లభిస్తోంది. అంతేకాకుండా నర్సరీల పెంపకం, నాటడం, కోయడం, శుద్ధి, మార్కెటింగ్, ల్యాండ్స్కేపింగ్, ఫ్లోరికల్చర్, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ద్వారా ఉద్యోగావకాశాలూ అందివస్తున్నాయి. అలా దేశంలో సగటున ఎకరం పంటకు ఏడాదికి వందమంది కూలీలు ఉపాధి పొందుతున్నారు. సమ్మిళిత వృద్ధి, మెరుగైన ఆదాయం కోసం 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉద్యాన పంటలను పెద్దయెత్తున ప్రోత్సహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పోషకాహారం, సాధికారత, జీవనోపాధి అనే మూడు ప్రధాన అంశాలపై కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ దృష్టి సారించింది. పోషక విలువలు కలిగిన పంటలను ప్రోత్సహించడం ద్వారా పోషకాహార లోపాన్ని తగ్గించడం, ఏడాది పొడవునా సాగు చేయడానికి అనుకూలమైన పరిస్థితులను కల్పించడం లక్ష్యాలుగా నిర్దేశించింది. అందుకు రైతులకు మెరుగైన శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం అందించాలి. అప్పుడే వారి ఆదాయాన్ని పెంచడం, సుస్థిరాభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం వీలవుతుంది. జాతీయ ఉద్యాన మిషన్ (ఎన్హెచ్ఎం) 2025-26 కింద పంట ఉత్పత్తులు, రైతుల ఆదాయాలు, ఉపాధి అవకాశాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఉద్యాన పంటల అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. దీని కింద అధిక దిగుబడినిచ్చే పంటల సాగును ప్రోత్సహిస్తారు. రైతులకు సబ్సిడీలు, సాంకేతికతతో పాటు ఇతర సాయాన్నీ అందిస్తారు.



### తెలుగు రాష్ట్రాల్లో...

ఏపీ, తెలంగాణాల్లోనూ ఉద్యానరంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్లో 18.23 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. వార్షిక దిగుబడి 366.53 లక్షల టన్నులుగా ఉంది. తెలంగాణ సుమారుగా 4.85 లక్షల హెక్టార్ల ఉద్యాన సాగు విస్తీర్ణంతో 61.64 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధిస్తోంది. ఉద్యాన ఉత్పత్తుల్లో గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, రాజస్థాన్, కర్ణాటక, జమ్మూకశ్మీర్లు ముందంజలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యాన పంటల మీద తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. తగిన సబ్సిడీలు అందిస్తూ రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలి. వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలూ సంస్థల్లో పరిశోధనలు, కేంద్ర ప్రభుత్వ పథకాల వినియోగం ద్వారా తెలుగు రాష్ట్రాలు పురోగమించాలి.

# ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లపై శీతకన్ను.. కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

**7వేల ఎకరాల భూమి సిద్ధం చేసిన గత బీఆర్ఎస్ సర్కారు**

**ప్రభుత్వ వైఖరితో ఆహార శుద్ధి పరిశ్రమకు విఘాతం**

రాష్ట్రంలో ఆహార శుద్ధి పరిశ్రమ భవితవ్యం అగమ్యగోచరంగా తయారైంది. వ్యవసాయం, పరిశ్రమలను అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్‌ను పెంచాలనే లక్ష్యానికి కాంగ్రెస్ సర్కారు నిర్వాహకంతో తూట్లుపడ్డాయి.రాష్ట్రంలో ఆహార శుద్ధి పరిశ్రమ భవితవ్యం అగమ్యగోచరంగా తయారైంది. వ్యవసాయం, పరిశ్రమలను అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్‌ను పెంచాలనే లక్ష్యానికి కాంగ్రెస్ సర్కారు నిర్వాహకంతో తూట్లుపడ్డాయి. జిల్లాల వారీగా ఉత్పత్తి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులను ఎక్కడికక్కడే ప్రాసెసింగ్ చేయాలన్న సంకల్పంతో గత కేసీఆర్ ప్రభుత్వం దాదాపు 7 వేల ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని సిద్ధం చేసినా..ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం దాన్ని పట్టించుకోవడం లేదు.గడిచిన ఏడాదిన్నరలోగా ఈ రంగాలను ఆదుకోవడానికి సర్కార్ ఒక్క పైసా విడుదల చేయలేదు. తెలంగాణ ఏర్పాటు తరువాత బీఆర్ఎస్ సర్కారు ప్రణాళికాబద్ధంగా ఒక్కో రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నది. ఇందులో భాగంగా నీటిపారుదల రంగం అభివృద్ధితో వ్యవసాయ దిగుబడులు భారీగా పెరిగాయి. దీంతో జిల్లాలవారీగా ఎక్కడ పండే వ్యవసాయ ఉత్పత్తులను ఇక్కడే ప్రాసెస్‌చేసి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ మినహా మిగిలిన 9 ఉమ్మడి జిల్లాల్లో ప్రత్యేక ఫుడ్





ప్రాసెసింగ్ జోన్లను ఏర్పాటు చేసింది.భూసేకరణ ద్వారా రైతులను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతో జిల్లాలవారీగా 7,149 ఎకరాల ప్రభుత్వ భూములను గుర్తించి టీజీఐఐసీకి అప్పగించింది. రైస్ మిల్లులు, పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు, మిల్లెట్స్, పంచదార, వంటనూనెలు, పాల ఉత్పత్తులు, వివిధ రకాల పానియాలు ఉత్పత్తిచేసే పరిశ్రమలకు ఈ భూములను కేటాయించాలని నిర్ణయించారు.

**ప్రభుత్వం నిధులిస్తే అభివృద్ధి చేస్తాం: టీజీఐఐసీ**

కేసీఆర్ ప్రభుత్వ సంకల్పానికి మద్ధతుగా పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకువచ్చిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ సర్కార్ మొండిచెయ్యి చూపించింది. గతంలో టీజీఐఐసీ అభివృద్ధి చేసిన భూములను పరిశ్రమలకు కేటాయించాల్సి ఉండగా, నూతన ప్రభుత్వం రావడంతో వారి ఆశలపై నీళ్లు చల్లారు. ఆహార శుద్ధి పరిశ్రమ కోసం గుర్తించినభూములు అలాగే ఉండిపోయాయి. ప్రభుత్వం నుంచి ఉలుకూ పలుకూ తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు నిధులిస్తే తాము పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. భూములను అభివృద్ధిచేస్తే పరిశ్రమల ఏర్పాటుకు చాలామంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వం మాత్రం ఆ దిశగా దృష్టి పెట్టడంలేదు

# త్రైమాసిక ఆర్థిక ఫలితాలపై ఆధారం స్టాక్ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి.



**మార్కెట్ పల్స్**

స్టాక్ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితుల నడుమ పెట్టుబడుల ఉపసంహరణలకే మదుపరులు ప్రాధా

న్యతనిస్తున్నారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 932.42 పాయింట్లు లేదా 1.11 శాతం పడిపోయి 82,500.47 వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 311.15 పాయింట్లు లేదా 1.22 శాతం కోల్పోయి 25,149.85 దగ్గర ముగిసింది. కాగా, ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్)గాను కార్పొరేట్ కంపెనీలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఈ వారం మార్కెట్లను అధికంగా ప్రభావితం చేస్తాయని చెప్పవచ్చు.బడా సంస్థలు లాభాలను అందుకున్నా.. నష్టాలను మూటగట్టుకున్నా.. సూచీలు కూడా అందుకు తగ్గట్టే స్పందిస్తాయన్న అభిప్రాయాల్ని మెజారిటీ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఐటీ, బ్యాంకింగ్, ఆటో షేర్లు ఆటుపోట్లకు గురికావచ్చు. ఇక ఎప్పట్లాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) పెట్టుబడులు, దేశీయ మార్కెట్లను నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 24,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. కానీ సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,400-25,600 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితుల నడుమ పెట్టుబడుల ఉపసంహరణలకే మదుపరులు ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 932.42 పాయింట్లు లేదా 1.11 శాతం పడిపోయి 82,500.47 వద్ద స్థిరపడింది.

**గమనిక..**

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్

# వైజాగ్‌లో వొడా ఐడియా 5జీ సేవలు




నిధులు లేక సతమతమవుతున్న ప్రముఖ టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా దేశవ్యాప్తంగా 5జీ సేవలు అందించడానికి సిద్ధమైంది. నిధులు లేక సతమతమవుతున్న ప్రముఖ టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా దేశవ్యాప్తంగా 5జీ సేవలు అందించడానికి సిద్ధమైంది. ఇప్పటికే మెట్రో నగరాల్లో ఈ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్థ..తాజాగా మరో 23 నగరాల్లో ఈ సేవలను స్టార్ట్ చేసింది. వీటిలో వైజాగ్‌తోపాటు అహ్మదాబాద్, ఆగ్రా, ఔరంగాబాద్, కొచ్చి, ఇండోర్, జైపూర్, కోల్‌కతా, లఖ్నో, మధురై, మలప్పురం, మీరట్, నాగపూర్, నాసిక్, పుణె, రాజ్‌కోట్, సోన్‌పేట్, సూరత్, త్రివేంద్రం, వడొదరలలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపింది. ఇప్పటికే సంస్థ ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు, చండీఘడ్, పాట్నాలలో సంస్థ 5జీ సేవలను ప్రారంభించింది.ఇచిన్న మొత్తాలపై కేంద్ర ప్రభుత్వం మరోసారి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను పీపీఎఫ్, ఎన్ఎస్ఈల వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగించడానికి సర్కార్ మొగ్గుచూపింది. దీంతో వరుసగా ఆరు త్రైమాసికాలుగా వడ్డీరేట్లను ముట్టుకోకపోవడం విశేషం. జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఈ వడ్డీరేట్లు వర్తించనున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. సుఖణ్య సమృద్ధి స్కీంపై 8.2 శాతం వడ్డీని, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌పై 7.1 శాతం, పోస్టాఫీస్ సేవింగ్ డిపాజిట్ స్కీంపై 4 శాతం, కిసాన్ వికాస్ పత్రాలపై 7.5 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది.

# పాన్ కార్డ్ నుంచి రైలు టికెట్ వరకు.. జులై ఒకటి నుంచి మారనున్న రూల్స్ ఇవే..!




ఈ ఆర్థిక సంవత్సరంలో మరో మాసం ముగిసింది. రేపటి నుంచి జులై ప్రారంభం కానున్నది. అయితే, జులై ఒకటి నుంచి పలు కీలక రూల్స్ మాఈ ఆర్థిక సంవత్సరంలో మరో మాసం ముగిసింది. రేపటి నుంచి జులై ప్రారంభం కానున్నది. అయితే, జులై ఒకటి నుంచి పలు కీలక రూల్స్ మారబోతున్నాయి. ఇవి సామాన్యుల దైనందిన జీవితం, ఖర్చులపై ప్రత్యక్షంగా ప్రభావం చూపనున్నది. ఇందులో పాన్‌కార్డ్ నుంచి బ్యాంకింగ్, రైల్వే టికెట్ బుకింగ్, గ్యాస్ సిలిండర్ ధర, క్రెడిట్ కార్డుల వరకు రూల్స్ ఉన్నాయి. ఈ కొత్త నిబంధనలు అమలులోకి వస్తే మీ జేబులపై భారం పడొచ్చు. కొన్ని సందర్భాల్లోనూ ఊరట కలిగించే అవకాశాలున్నాయి. అయితే, జులై ఒకటి నుంచి మారనున్న రూల్స్ ఏంటో ఓసారి చూద్దాం..!

**పెరగనున్న రైలు టికెట్ చార్జీలు..**

జులై ఒకటి నుంచి రైలు టికెట్ చార్జీలు పెరగనున్నాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఏసీ, నాన్ ఏసీ క్లాస్ చార్జీలను పెంచేందుకు రైల్వేమంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తున్నది. నాన్ ఏసీ (స్లీపర్, సెకండ్ సీటింగ్) కేటగిరిల్లో టికెట్‌పై కిలోమీటర్‌కు ఒక పైసా, థర్డ్ ఏసీ నుంచి ఫస్ట్ ఏసీ వరకు అన్ని క్లాస్‌లలో కిలోమీటర్‌కు 2 పైసలు పెరుగనున్నది. 500 కిలోమీటర్ల వరకు ప్రయాణానికి సెకండ్ క్లాస్ రైలు టికెట్ల ధరలు, ఎంఎస్‌టీలో ఎలాంటి మార్పులు ఉండవు. కానీ, 500 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే.. ఆ ప్రయాణికులు ప్రతి కిలోమీటర్‌కు అర పైసా చెల్లించాల్సి ఉంటుంది.

**తత్కాల్ టికెట్ల బుకింగ్ ఇక కఠినం..**

రైల్వేశాఖ జులై ఒకటి నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్‌ను కఠిన తరం చేసింది. ఇకపై తత్కాల్ టికెట్లు ఐఆర్‌సీటీసీ అకౌంట్‌తో ఆధార్ లింక్ చేసిన ప్రయాణికులకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. జులై ఒకటి నుంచి ఓటీపీ ఆధారిత అథంటికేషన్ తప్పనిసరి చేసింది. దాంతో ఆధార్ అకౌంట్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. తత్కాల్ బుకింగ్ ప్రారంభమైన మొదటి అరగంటలో రైల్వే ఏజెంట్లు బుకింగ్ చేసేందుకు అనుమతి ఉండదు. ఏజెంట్లు పెద్ద ఎత్తున టికెట్లను బుక్ చేస్తున్నారని విమర్శల నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ ఈ నిర్ణయం తీసుకున్నది. దాంతో ప్రయాణికులకు ఊరట కలుగనున్నది.

**పాన్‌కార్డు రూల్స్‌లో మార్పులు..**

పాన్ కార్డుల రూల్స్ సైతం మారబోతోన్నాయి. జులై ఒకటి నుంచి కొత్త పాన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ఆధార్ కార్డు కాపీని అందించడం తప్పనిసరి. సీబీడీటీ ఆధార్‌ను తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకున్నది. మీకు ఇప్పటికే పాన్, ఆధార్ కార్డు ఉంటే.. వాటిని లింక్ చేయడం తప్పనిసరి. ఈ రెండింటిని అనుసంధానించేందుకు ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు అనుమతి ఇచ్చింది.

**క్రెడిట్ కార్డ్ బిల్లుల చెల్లింపు కోసం కొత్త వ్యవస్థ**

అన్ని రకాల క్రెడిట్ కార్డుల బిల్లుల చెల్లింపు కోసం కొత్త వ్యవస్థ అందుబాటులోకి రాబోతున్నది. భారత్ బిల్ చెల్లింపు వ్యవస్థ (%దీదీూూ%) వ్యవస్థ ద్వారానే అన్ని క్రెడిట్ కార్డ్ బిల్లులను చెల్లించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశించింది. ఈ నిర్ణయంతో బిల్ డెస్క్, ఫోన్‌పే, క్రెడ్ వంటి యాప్‌లను ప్రభావితం చేసే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఎనిమిది బ్యాంకులు మాత్రమే బీబీపీఎస్ సౌకర్యాన్ని ప్రారంభించాయి.

# కొటక్ మహీంద్రా ప్రాఫిట్ డౌన్




కొటక్ మహీంద్రా బ్యాంక్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,472 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది.ముంబై, జూలై 26: కొటక్ మహీంద్రా బ్యాంక్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,472 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది నమోదైన రూ.7,448 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది.రిటైల్ కమర్షియల్ వాహనాలకు ఇచ్చిన రుణాలు మొండి బకాయిల జాబితాలోకి చేరడం వల్లనే లాభాల్లో భారీ గండిపడిందని పేర్కొంది. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ రూ.1,200 కోట్ల నిధులను కేటాయించింది.

# ఐపీవోకి నెఫ్రోప్లస్!




ఆసియాలోనే అతిపెద్ద డయాలిసిస్ సేవల సంస్థ నెఫ్రోప్లస్ బ్రాండ్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నెఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్..పబ్లిక్ ఇష్యూకి(ఐపీవో)కి సంబంధించి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. హైదరాబాద్, జూలై 26: ఆసియాలోనే అతిపెద్ద డయాలిసిస్ సేవల సంస్థ నెఫ్రోప్లస్ బ్రాండ్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నెఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్..పబ్లిక్ ఇష్యూకి(ఐపీవో)కి సంబంధించి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. ప్రమోటర్లు, వాటాదారులకు చెందిన 1.27 కోట్ల షేర్లను బహిరంగ మార్కెట్లో విక్రయించడం ద్వారా రూ.353.4 కోట్ల వరకు నిధులు సమీకరించాలని యోచిస్తున్నది. ఇలా సేకరించిన నిధుల్లో రూ.129 కోట్లను నూతన డయాలిసిస్ క్లినిక్‌లను తెరువడానికి, మరో రూ.136 కోట్లను రుణాలను తీర్చడానికి వినియోగించనున్నది

# పియాజియో ఈ-ఆటో




మూడు చక్రాల వాహన తయారీ సంస్థ పియాజియో..దేశీయ మార్కెట్లోకి సరికొత్త ఈ-ఆటోను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెండు రకాల్లో లభించనున్న ఈ వాహనం ప్రారంభ ధర రూ.3. 30 లక్షలు కాగా, గరిష్ఠంగా రూ.3. 88 లక్షలుగా నిర్ణయించింది. ప్రారంభ ధర రూ.3.30 లక్షలుమూడు చక్రాల వాహన తయారీ సంస్థ పియాజియో..దేశీయ మార్కెట్లోకి సరికొత్త ఈ-ఆటోను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెండు రకాల్లో లభించనున్న ఈ వాహనం ప్రారంభ ధర రూ.3. 30 లక్షలు కాగా, గరిష్ఠంగా రూ.3. 88 లక్షలుగా నిర్ణయించింది. దీంట్లో 7.5 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన యాప్ ఈ-సిటీ ఎఫ్ఎక్స్ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 174 కిలోమీటర్లు ప్రయాణించనుండగా, అలాగే యాప్ ఈ-సిటీ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 236 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ సందర్భంగా కంపెనీ చైర్మన్ డియాగో గ్రాఫీ మాట్లాడుతూ.. కొత్తధనం కోరుతున్న వారికి ఈ ఆటో సరైనదని, దీనిపై ఐదేండ్లు లేదా 2.25 లక్షల కిలోమీటర్ల వరకు వ్యారెంటీ కల్పిస్తున్నట్టు చెప్పారు

# టెక్స్‌టైల్‌రంగంలో పెట్టుబడులు పెట్టండి



ఇతర రాష్ట్రాలతో పోలిస్తే టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం సచివాలయంలో తైవాన్ టెక్స్‌టైల్ ఫెడరేషన్ (టీటీఎఫ్) అధ్యక్షుడు జస్టిన్ వాంగ్ నేతృత్వంలో 11 మంది ప్రతినిధుల బృందం మంత్రిని కలిశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వల్పకాలంలోనే టెక్స్‌టైల్ రంగంలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎదిగిందని, రాష్ట్ర పారిశ్రామిక జీఎస్‌వీఏ 2024-25లో రూ.2.77 లక్షల కోట్లుగా ఉందని చెప్పారు. ఇందులో టెక్స్‌టైల్ రంగం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు

# అపాచీ ఆర్‌టీఆర్ 160 మాడల్.. ధర రూ.1.34 లక్షలు



టీవీఎస్ మరో స్పోర్ట్స్ బైకును దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. అపాచీ బ్రాండ్‌లోనే ఆర్‌టీఆర్ 160 పేరుతో ఈ నయా మాడల్‌ను తీసుకొచ్చింది. టీవీఎస్ మరో స్పోర్ట్స్ బైకును దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. అపాచీ బ్రాండ్‌లోనే ఆర్‌టీఆర్ 160 పేరుతో ఈ నయా మాడల్‌ను తీసుకొచ్చింది. ఈ బైకు ప్రారంభ ధర రూ.1.34 లక్షలుగా నిర్ణయించింది. రెండు రంగుల్లో లభించనున్న ఈ బైకు గతేడాది అందుబాటలోకి తీసుకొచ్చిన టాప్-ఎండ్ మాడల్ కంటే రూ.4 వేలు అధికం. డ్యూయల్-చానెల్ ఏబీఎస్ సిస్టమ్‌తో ఆధునీకరించిన తొలి బైకు ఇదే . 159.7 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ బైకు 16.04 పీఎస్‌ల శక్తిని, 5 స్పీడ్ గేర్‌బాక్స్, బ్లూటూత్ కనెక్టివిటీ, నావిగేషన్ సిస్టమ్‌తో అనుసంధానం చేసుకునే విధంగా డిజైన్ చేసినట్టు టీవీఎస్ మోటర్ బిజినెస్ హెడ్ విమల్ సౌంబ్లీ తెలిపారు

# హరిహర వీరమల్లు సినిమా సక్సెస్ కోసం జనసేన పాట్లు



మళ్లీ మళ్లీ మీరే సినిమా చూడాలని జన సైనికులకు విజ్ఞప్తి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమాను సక్సెస్ చేసేందుకు జనసేన నాయకులు పడరాని పాట్లు పడుతున్నారు. హరిహర వీరమల్లు సినిమాను బ్లాక్‌బస్టర్ చేసేందుకు ఒకటికి రెండుసార్లు మనమే సినిమా చూడాలని జన సైనికులకు నాయకులు సూఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమాను సక్సెస్ చేసేందుకు జనసేన నాయకులు పడరాని పాట్లు పడుతున్నారు. హరిహర వీరమల్లు సినిమాను బ్లాక్‌బస్టర్ చేసేందుకు ఒకటికి రెండుసార్లు మనమే సినిమా చూడాలని జన సైనికులకు నాయకులు సూచిస్తున్నారు. మళ్లీ మళ్లీ చూడటమే కాకుండా డబ్బులు లేని వాళ్లకు టికెట్లు కొనిచ్చి వాళ్లకు కూడా సినిమా చూపించాలని చెబుతున్నారు. ఈ మేరకు జనసేన ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు, కార్యకర్తలతో సీనియర్ నాయకులు నాదెండ్ల మనోహర్, హరిప్రసాద్, కందుల దుర్గేశ్ నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన ఆడియో క్లిప్ ఇప్పుడు వైరల్‌గా మారింది.పవన్ కల్యాణ్‌ను రాజకీయంగా దెబ్బకొట్టాలని ప్రత్యర్థులు ఆలోచిస్తూనే ఉన్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇప్పుడు హరిహర వీరమల్లు సినిమాపై కూడా వైసీపీ వాళ్లు ఫేక్ ప్రచారం చేసి.. పవన్ కల్యాణ్ ఇమేజ్‌ను తగ్గించాలని చూస్తున్నారని అన్నారు. పవన్ కల్యాణ్ ఇమేజ్ తగ్గకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. "పవన్ కల్యాణ్ సినిమాపై కావాలని నెగిటివిటీ పెంచుతున్నారు.. దాన్ని తగ్గించేందుకు పవన్ కల్యాణ్ ఒంటరిపోరాటం చేస్తున్నారు. అందుకే కెరీర్‌లోనే తొలిసారిగా సక్సెస్ మీట్‌లో పాల్గొంటున్నారు. ఆయనకు మనం అండగా ఉండాలి." అని అన్నారు. " ఆర్థికంగా పార్టీని నిలబెట్టేందుకు పవన్ కల్యాణ్ ఎంతో కృషి చేశారు. సినిమాల్లో వచ్చే రెమ్యునరేషన్ ను రాజకీయాల్లో ఉపయోగించారు. ఆయన కష్టం వృథా కాకుండా ఈ సినిమాను కాపాడేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలి. ఇది మనం నైతికంగా చేస్తున్న పోరాటం. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండాలి. గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు కూడా కూటమి నాయకులను ఇన్వాల్వ్ చేయాలి." అని సూచించారు.ప్రతి ఒక్క జన సైనికులు, వీర మహిళలు హరిహర వీరమల్లు సినిమా చూడాలని ఎమ్మెల్సీ వరప్రసాద్ సూచించారు. సినిమాకు నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని.. పాజిటివ్ టాక్ వచ్చేలా కృషి చేయాలన్నారు. ఇందుకోసం థియేటర్లకు వెళ్లి కలెక్షన్లు ఎలా ఉన్నాయో ఎప్పటికప్పుడు ఆరా తీయాలని సూచించారు. సినిమాకు జనాలు వస్తున్నారా? లేదా? తగ్గితే కారణం ఏంటనేది తెలుసుకోవాలన్నారు. మరో వారం రోజుల పాటు సినిమాను ఆదుకోవాలని కోరారు. ఇందుకోసం మనమే ఒకటికి రెండుసార్లు సినిమా చూడాలన్నారు. సినిమా చూసే శక్తి లేని వాళ్లకు సినిమా చూపించేందుకు నడుము కట్టాలన్నారు. టికెట్లు కొనిచ్చి ప్రతి ఒక్కరికీ హరిహర వీరమల్లు సినిమా చూపించాలని కోరారు. మనతో పాటు చాలామంది సినిమా చూసేలా చేయాలని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ఈ సమయంలో ఇది మనకు చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. సినిమా బాగుందనే మౌత్ పబ్లిసిటీ పెంచాలని కోరారు. దీనికోసం తన పరిధిలో తాను కూడా ఏదైనా చేస్తానని చెప్పారు

# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు ప్రమాణస్వీకారం



నాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు.. ఇవాళ గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే .. ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయిపనాజీ: మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజుఇవాళ గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. పీఎస్ శ్రీధరన్ పిళ్లై స్థానంలో ఆయన ఆ బాధ్యతలను స్వీకరించారు. రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే .. ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌తో పాటు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇవాళ ఉదయం 11.30 నిమిషాలకు ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది.అశోక్ గజపతి రాజు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించారు. రాజకీయవేత్తగా ఆయనకు వివాదరహితుడిగా పేరుంది. గతంలో ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించారు. 2014లో విజయనగరం ఎంపీగా గెలుపొందారు. మోదీ క్యాబినెట్‌లో విమానయానశాఖ మంత్రిగా విధులు నిర్వర్తించారు.మహారాజా అలక్‌నారాయణ విద్యాసంస్థలను అశోక్ గజపతి రాజు నిర్వహిస్తున్నారు. మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. గతంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా అశోక్ గజపతి రాజు చేశారు. ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌లలో కీలక మంత్రిత్వ శాఖలను ఆయన చేపట్టారు

# పోలీసు నోటిఫికేషన్ ఎప్పుడిస్తరు?



తమ కొడుకు జీవితం బాగుపడుతదేమోనన్న ఆశతో తల్లీతండ్రులు కాయకష్టం చేసి డబ్బులు కూడబెట్టి పోలీసు ఉద్యోగానికి కోచింగ్ ఇప్పిస్తుంటే ప్రభుత్వం మాత్రం నోటిఫికేషన్ ఇవ్వడం లేదు. కాంగ్రెస్ నేతల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న నిరుద్యోగులుబల్మూరికి వినతిపత్రం అందజేతతెమ కొడుకు జీవితం బాగుపడుతదేమోనన్న ఆశతో తల్లీతండ్రులు కాయకష్టం చేసి డబ్బులు కూడబెట్టి పోలీసు ఉద్యోగానికి కోచింగ్ ఇప్పిస్తుంటే ప్రభుత్వం మాత్రం నోటిఫికేషన్ ఇవ్వడం లేదు. నెలలు నెలలు గడిచిపోతున్నా నోటిఫికేషన్ రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న పోలీసు ఉద్యోగార్థులు కాంగ్రెస్ నేతల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు.తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. శనివారం గాంధీభవన్‌లో ప్రజావాణి నిర్వహిస్తున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసు ఉద్యోగార్థులు అక్కడికి వెళ్లి బల్మూరి వెంకట్‌ను కలిశారు. ప్రభుత్వం కల్పిస్తామన్న ఉద్యోగాల్లో తక్షణం 15వేల కానిస్టేబుల్, 1,000 ఎస్సై ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కానిస్టేబుల్ అభ్యర్థుల వయసును 35 ఏండ్లకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు జీవో 46ను రద్దు చేస్తామని తమతో ఓట్లు వేయించుకొని ఇప్పుడు పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు

# ఏడు నెలల్లో మావోయిస్టులంతా లొంగిపోవాలి




ఏపీ డీజీపీ ఏపీ డీజీపీ హరీశ్ గుప్తా ఎదుట మావోయిస్టు దంపతులు కమలేశ్-అరుణ లొంగిపోయారు. వీరిలో కమలేశ్‌పై రూ.20లక్షలు, అరుణపై రూ.5లక్షల రివార్డు ఉందని డీజీపీ తెలిపారు.ఏపీ డీజీపీ హరీశ్ గుప్తా ఎదుట మావోయిస్టు దంపతులు కమలేశ్-అరుణ లొంగిపోయారు. వీరిలో కమలేశ్‌పై రూ.20లక్షలు, అరుణపై రూ.5లక్షల రివార్డు ఉందని డీజీపీ తెలిపారు. ఈ మేరకు మీడియాకు వివరాలు వెల్లడించిన హరీశ్‌గుప్తా.. ఏవోబీ పరిధిలో భారీ ఆయుధాల డంప్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఏకే 47, హ్యాండ్ గ్రనేడ్లు, ఇతర ఆయుధాల స్వాధీనం చేసుకున్న వాటిలో ఉన్నాయని చెప్పారు.మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం అందుకుని జాయింట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని డీజీపీ హరీశ్ గుప్తా తెలిపారు. ఏపీకి చెందిన దాదాపు 21 మంది ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఇతర రాష్ట్రాల్లో మావోయిస్టు సభ్యులుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. మావోయిస్టులు హింసను వీడాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా వచ్చే ఏడు నెలల్లో అంటే వచ్చే మార్చి లోగా లొంగిపోవాలని కోరారు. మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలోకి వస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. వారంతా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు

# బిల్లులు తెచ్చుకోండి.. కమీషన్ పుచ్చుకోండి!

**నెలకు రూ.5 కోట్లు మంజూరయ్యేలా హామీ**

**8% వరకు కమీషన్ పుచ్చుకునే వెసులుబాటు కల్పించిన ప్రభుత్వం**

**రూ.100 కోట్లు ఇవ్వాల్సిందేనని కాంగ్రెస్ యువ ఎంపీ డిమాండ్**



బిల్లులు తెచ్చుకోండి, కమీషన్లు పుచ్చుకోండి, అంతేగానీ నియోజకవర్గ ప్రత్యేక అభివృద్ధి నిధులు మాత్రం అడగొద్దు.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఇదేనా? అభివృద్ధి పనుల కోసం ఏటా నియోజకవర్గానికి రూ.10 కోట్లు అంటూ విడుదల చేసిన జీవోను పక్కన పడేసిందా? అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రజాసేవ కంటే కమీషన్ల వైపే మొగ్గు చూపుతుకాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సర్కార్ బంపరాఫర్

బిల్లులు తెచ్చుకోండి, కమీషన్లు పుచ్చుకోండి, అంతేగానీ నియోజకవర్గ ప్రత్యేక అభివృద్ధి నిధులు మాత్రం అడగొద్దు.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఇదేనా? అభివృద్ధి పనుల కోసం ఏటా నియోజకవర్గానికి రూ.10 కోట్లు అంటూ విడుదల చేసిన జీవోను పక్కన పడేసిందా? అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రజాసేవ కంటే కమీషన్ల వైపే మొగ్గు చూపుతున్నారా? అంటే సచివాలయ వర్గాలు నిజమే అని అంటున్నాయి. అధికార పార్టీ ఎమ్మెల్యేలు నెలకు రూ.5 కోట్ల వరకు కాంట్రాక్టు పెండింగ్ బిల్లులు తెచ్చుకోవాలని, వాటిని క్లియర్ చేస్తామని ప్రభుత్వ పెద్దలు సూచించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో కొందరు ఎమ్మెల్యేలు 8 శాతం కమీషన్‌తో బిల్లులు క్లియర్ చేయించగా, మరికొంత మంది వారి వ్యక్తిగత కాంట్రాక్టు బిల్లులు తీసుకున్నారని కాంగ్రెస్ వర్గాలు బహిరంగంగానే చెప్తున్నాయి.

**ప్రత్యేక సీం తెచ్చి.. పక్కన పడేసి**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంతకుముందున్న 'సీడీఎఫ్'(నియోజకవర్గ అభివృద్ధి నిధి) స్థానంలో 'ప్రత్యేక అభివృద్ధి నిధి' పథకాన్ని ఏర్పాటు చేసింది. ప్రతీ నియోజకవర్గానికి ఏటా రూ.10 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. జీవో వెలువడి 16 నెలలు దాటుతున్నా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. దీంతో నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదు. చిన్నాచితక పనులకు నిధులు వచ్చినా జిల్లా ఇన్‌చార్జి మంత్రుల అనుమతి లేకుండా అడుగు ముందుకు పడటంలేదు. దీంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు కొందరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. సీఎల్పీ సమావేశాల్లో, సీఎంను కలిసిన సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేస్తూవస్తున్నారట. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు జరగకపోవటంతో తాము గ్రామాల్లోకి వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేసినట్టుతెలిసింది. ప్రత్యే

కనిధికి డబ్బులు కేటాయించాలంటేఏటా రూ.

1,190 కోట్లు అవసరం అవుతాయని, ప్రస్తుతం ఖజానా దివాలా తీసిందని, తెస్తున్న అప్పులు మిత్తీలకు కూడా సరిపోవటం లేదని, కాబట్టి నిధులు మంజూరు చేయలేమని ప్రభుత్వ పెద్దలు చేతులెత్తేశారట.

**చల్లబరిచేందుకు కొత్త పథకం**

నిధులు విడుదలైతే కాంట్రాక్టులు, కమీషన్ల రూపంలో తమ జేబులు నిండుతాయని అనుకున్న కొందరు ఎమ్మెల్యేలు ప్రభుత్వ పెద్దల సమాధానంతో తెల్లముఖం వేశారని తెలిసింది. దీంతో వారు బహిరంగంగానే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని సమాచారం. రానురాను ఎమ్మెల్యేల్లో అసహనం పెరిగి పోతుండటాన్ని గుర్తించిన ప్రభుత్వ పెద్దలు కొత్త పథకాన్ని తెరమీదికి తెచ్చారని విశ్వసనీయవర్గాలు తెలిపాయి. పనులతో సంబంధం లేకుండా వారి జేబులు నింపే కార్యక్రమానికి రూపకల్పన చేశారని సమాచారం. ప్రతీ ఎమ్మెల్యే నెలకు రూ.5 కోట్ల వరకు పెండింగ్ బిల్లులు తెచ్చుకోవాలని, వాటిని క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారట. బదులుగా 8 శాతం వరకు కమీషన్ వసూలు చేసుకోవాలని సూచించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. జూన్ నుంచే ఈ విధానం అమల్లోకి వచ్చిందని, అధికార పార్టీ ఎమ్మెల్యేలకు ఒక దఫా కమీషన్లు కూడా అందాయని చర్చ జరుగుతున్నది.

**నాకు రూ.100 కోట్లు కావాలి**

ఎమ్మెల్యేలకు ఇచ్చిన ఆఫర్‌ను అడ్డుపెట్టుకొని దక్షిణ తెలంగాణకు చెందిన ఒక యువ ఎంపీ తనకు రూ.100 కోట్ల చొప్పున కాంట్రాక్టు బిల్లులు క్లియర్ చేయాలని ముఖ్యనేతను కోరినట్టు తెలిసింది. తన నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయని, రూ.35 కోట్లు చొప్పున ఇవ్వాలని చెప్పారట. ఢిల్లీ వ్యవహారాలు చూసుకునేందుకు మరికొంత ఫండ్ కేటాయించాలని ముఖ్యనేతతో చనువుగా ఉండే ఆ ఎంపీ కోరినట్టు తెలిసింది. ఆయన అభ్యర్థనను లెక్కాపద్దులు చూసే కీలక నేత పరిగణలోకి తీసుకోనట్టు తెలిసింది. అందరితోపాటు రూ.5 కోట్లే ఇస్తామని స్పష్టంచేయడంతో.. తనకు అవసరం లేదంటూ ఆ ఎంపీ వెళ్లిపోయినట్టు చర్చ జరుగుతున్నది

# మరో 790 ప్రీ ప్రైమరీ స్కూళ్లు



కొత్తగా 790 ప్రీ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులిచ్చింది. గతంలో 210 స్కూళ్లను ఏర్పాటు చేయగా, తాజాగా మరిన్ని స్కూళ్లను ఏర్పాటుచేసింది. దీంతో ప్రీ ప్రైమరీ స్కూళ్ల సంఖ్య వెయ్యికి చేరింది. కొత్తగా 790 ప్రీ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులిచ్చింది. గతంలో 210 స్కూళ్లను ఏర్పాటు చేయగా, తాజాగా మరిన్ని స్కూళ్లను ఏర్పాటుచేసింది. దీంతో ప్రీ ప్రైమరీ స్కూళ్ల సంఖ్య వెయ్యికి చేరింది.ఈ స్కూళ్ల నిర్వహణకు రూ. 33 కోట్ల బడ్జెట్‌కు అనుమతిచ్చింది. మార్గదర్శకాలను పాఠశాల విద్యాశాఖ శనివారం విడుదల చేసింది. వచ్చే విద్యాసంవత్సరం ఒకటో తరగతిలో చేరే వారిని వీటిల్లో చేర్చుకుంటారు. బోధనకు ఇంటర్ చదివి అదే గ్రామంలో ఉండే ఒకరిని ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్‌గా నియమించడంతోపాటు ఆయాలను కూడా నియమిస్తారు

# పోడు సాగుదారులపై అటవీశాఖ దౌర్జన్యం

**పోడు సాగుదారులపై అటవీశాఖ దౌర్జన్యం**

**ఖమ్మం జిల్లాలో ఇరువర్గాల వివాదం**

**పోలీసులకు పరస్పర ఫిర్యాదులు**



ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం ఎల్లన్ననగర్‌లో పోడు సాగుదారులు, అటవీ అధికారుల మధ్య శనివారం వివాదం చోటుచేసుకున్నది. గుబ్బగుర్తి ఫారెస్టురేంజ్ పరిధిలో ఎల్లన్ననగర్ గ్రామస్థులు కొంతకాలంగా పోడు సాగు చేసుకుంటున్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం ఎల్లన్ననగర్‌లో పోడు సాగుదారులు, అటవీ అధికారుల మధ్య శనివారం వివాదం చోటుచేసుకున్నది. గుబ్బగుర్తి ఫారెస్టురేంజ్ పరిధిలో ఎల్లన్ననగర్ గ్రామస్థులు కొంతకాలంగా పోడు సాగు చేసుకుంటున్నారు. 2008 తర్వాత అటవీశాఖ అధికారులు వారికి హక్కుపత్రాలు ఇవ్వలేదు. శనివారం గుబ్బగుర్తి ఫారెస్టు బీట్ ఆఫీసర్లు విజయ, శ్రీను, సిబ్బంది వెళ్లి పోడు భూమిలో సాగు చేస్తున్న పత్తి మొక్కలు పీకేసేందుకు ప్రయత్నించగా గ్రామస్థులు, మహిళలు, యువకు లు అడ్డుకున్నారు.దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. తాము ఆ భూముల్లో ఏం డ్ల తరబడి సాగు చేసుకుంటున్నామని, అటవీశాఖ అధికారులు వచ్చి తమ పంట మొక్కలు పీకేశారని ఎల్లన్ననగర్ గ్రామస్థులు కొణిజర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎఫ్ఎస్‌వో ఉ పేంద్రయ్య ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది కూడా ఫిర్యాదు చేశారు. హరితహారం మొక్క లు నాటిద్దామని వెళ్లగా.. అక్క డి వారు తమపై దౌర్జన్యం చేయడానికి ప్రయత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

# యోగాతో డయాబెటిస్‌కు చెక్!



యోగాతో టైప్ 2 డయాబెటిస్ ముప్పు తగ్గుతుందని తాజా అధ్యయనం వెల్లడించింది. టైప్-2 డయాబెటిస్ 40 శాతం తగ్గిస్తుందని పేర్కొంది. తాజా అధ్యయనంలో వెల్లడియోగాతో టైప్ 2 డయాబెటిస్ ముప్పు తగ్గుతుందని తాజా అధ్యయనం వెల్లడించింది. టైప్-2 డయాబెటిస్ 40 శాతం తగ్గిస్తుందని పేర్కొంది. ఈ మేరకు రిసెర్చ్ సొసైటీ ఫర్ ది స్టడీ ఆఫ్ డయాబెటిక్స్ ఇన్ ఇండియా (ఆర్ఎస్ఎస్‌డీఐ) రూపొందించిన అధ్యయన నివేదికను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్.. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాకు అందించారు. ఢిల్లీలోని యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఎండోక్రైనాలజీ డిపార్ట్‌మెంట్‌గా హెడ్‌గా ఉన్న ఎస్‌వీ మధు నేతృత్వంలో ఈ రిపోర్టును తయారు చేశారు.మధుమేహం రావడానికి హైరిస్క్ ఉన్న వ్యక్తుల్లో ఆ ముప్పును యోగాతో తగ్గించుకోవచ్చని నివేదిక తెలిపింది. పురాతన సంప్రదాయ యోగా శాస్త్రీయ పద్ధతుల్లో ఆరోగ్య సంరక్షణకు ఎలా ఉపయోగపడుతుందో వెల్లడించింది. క్రమం తప్పకుండా యోగా చేసే వారిలో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ లెవల్స్, ఇన్సులిన్ సెన్సిటివిటీ, ఒత్తిడి, కార్టిసాల్ లెవల్స్, జీవక్రియ సమతుల్యత ఉన్నట్టు తేల్చింది

# శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద.. ఒక గేటు ఎత్తివేత



ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో శ్రీశైలంప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో అధికారులు ప్రాజెక్టు ఒక గేటు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలానికి 90,692 క్యూసెక్కుల వరద వస్తున్నది. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో శ్రీశైలం ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో అధికారులు ప్రాజెక్టు ఒక గేటు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలానికి 90,692 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో 1,12,976 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 26,744 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.10 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా ప్రాజెక్టు గరిష్ఠ నీటి నిల్వ 215.80 టీఎంసీలకు గాను ఇప్పుడు 199.27 టీఎంసీలు ఉన్నాయికాగా, శనివారం రాత్రి భారీగా వరద ఉండటంతో అధికారులు రెండు గేట్లు ఎత్తివేశారు. అయితే ఆదివారం ఉదయానికి ప్రవాహం తగ్గడంతో ఒక గేటును మూసివేశారు. దీంతో ప్రస్తుతం ఒక గేటు గుండా 26,744 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఈ నెల 8న శ్రీశైలం డ్యామ్ గేట్లను మొదటిసారి ఎత్తిన విషయం తెలిసిందే. మొత్తం నాలుగు (6, 7, 8, 11) గేట్లను నీటిని విడుదల చేశారు. అనంతరం వరద తగ్గుముఖం పట్టడంతో గేట్లను మూసివేశారు

# స్పోర్ట్స్

## టీమ్ ఇండియాకు షాక్ - ఐదో టెస్టు నుంచి బుమ్రా ఔట్

**చివరి టెస్టు ముందు టీమ్ ఇండియాకు బ్యాడ్ న్యూస్- ఓవల్ టెస్టుకు పేసర్ బుమ్రా దూరం**




ఇంగ్లాండ్?తో జరగబోతున్న కీలకమైన ఐదో టెస్టుకు ముందు బూమ్రా వార్త టీమ్ ఇండియాను కలవరపెడుతోంది. ఓవల్ వేదికగా జరగనున్న ఈ చివరి మ్యాచ్?కు టీమ్ ఇండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ దూరమయ్యే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. బుమ్రా స్థానంలో ఆకాశ్ దీప్?కు ప్లేయింగ్ ఎలెవన్?లో చోటు దక్కే ఛాన్స్?లు ఉన్నాయని పేర్కొన్నాయి. జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ వైద్య బృందం సలహా ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే వెన్ను గాయం తిరగబెట్టకుండా ఉండడం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో యార్కర్ స్పెషలిస్ట్ ఐదో టెస్టుకు దూరం కానున్నట్లు సమాచారం.

### గంభీర్ ఏమన్నాడంటే?

అంతకుముందు టీమ్ ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ జట్టు కూర్పుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐదో టెస్టులో జట్టు కూర్పుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నాడు. బుమ్రాతో సహా అందరూ బౌలర్లు ఫిట్?గా ఉన్నారని పేర్కొన్నాడు. చివరి టెస్టులో బుమ్రా ఆడతాడా? లేదా అనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. ఆఖరి మ్యాచ్?లో ఎవరు ఆడినా దేశం కోసమేనని అభిప్రాయపడ్డాడు. అంతలోనే బుమ్రా ఐదో టెస్టుకు దూరం కానున్నాడనే వార్తలు టీమ్ ఇండియా ఫ్యాన్స్ ను ఒకింత ఆందోళనకు గురిచేస్తున్నాయి.

### ఎడ్జ్ బాస్టన్ టెస్టుకు దూరం

కాగా, ఇంగ్లాండ్?తో ఐదు టెస్టుల సిరీస్?లో బుమ్రా అన్ని మ్యాచ్?లు ఆడడని బీసీసీఐ ముందుగానే ప్రకటించింది. లీడ్స్, ట్రాఫోర్డ్, మాంచెస్టర్?లో జరిగిన టెస్టులు ఆడిన బుమ్రా, ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టుకు దూరంగా ఉన్నాడు. ఆ టెస్టులో బుమ్రా స్థానంలో దిగిన ఆకాశ్ దీప్ అదరగొట్టాడు. ఏకంగా 10 వికెట్లు తీసి కూల్చి ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించడంతో పాటు టీమ్ ఇండియా గెలుపులో కీలక పాత్ర వహించాడు. ఇప్పుడు ఆఖరి టెస్టులో బుమ్రాలో ప్లేస్?లో ఆకాశ్ దీప్ జట్టులో చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

### బౌలింగ్ తగ్గిన వేగం

బుమ్రా నాలుగో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్?లో 33 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఒకే ఇన్నింగ్స్?లో ఇన్ని ఓవర్లు అతడు బౌలింగ్ వేయడం ఇదే తొలిసారి. 33 ఓవర్లలో 103 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో 100కి పైగా పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ సిరీస్?లో బుమ్రా బౌలింగ్ లో వేగం కూడా బాగా తగ్గింది. 140 కి.మీ. కంటే ఎక్కువ వేగంతో వేసిన బంతుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. హెడింగ్లీలో 42.7శాతం, లార్డ్స్ లో 22.3శాతం, ఓల్డ్ ట్రాఫోర్డ్ లో కేవలం 0.5శాతం బంతులను మాత్రమే 140 కి.మీ కంటే ఎక్కువ వేగంగా వేశాడు. అయితే బౌలింగ్ వేగం తగ్గినప్పటికీ, ఈ సిరీస్?లో మహమ్మద్ సిరాజ్?తో పాటు టీమ్ ఇండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్?గా బుమ్రానే కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 14 వికెట్లు పడగొట్టాడు.ఇంగ్లాండ్ తో ఓవల్ వేదికగా జరగనున్న ఐదో టెస్టు టీమ్ ఇండియాకు అత్యంత కీలకంగా మారింది. ఎందుకంటే 2-1తో ఆతిథ్య జట్టు సిరీస్ లో ముందంజలో ఉంది. ఓవల్?లో జరగబోయే టెస్టులో గెలిస్తేనే సిరీస్ సిరీస్ సమం అవుతుంది. లేదంటే ఒకవేళ డ్రా అయినా, టీమ్ ఇండియా ఓడినా సిరీస్ ఇంగ్లీష్ జట్టులో ఖాతాలో పడిపోతుంది. ఇలాంటి కీలక మ్యాచ్?కు బుమ్రా దూరం కానున్నాడనే వార్తలు ఫ్యాన్స్?ను కలవరపెడుతున్నాయి.

## గిల్? ప్రత్యర్థికి స్ట్రాంగ్? కౌంటర్? ఇస్తే బాగుండేది' బెన్ స్టోక్స్‌పై గావస్కర్ ఫైర్?




**బెన్ స్టోక్స్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సునీల్ గావస్కర్**

మాంచెస్టర్ టెస్టు చివరి రోజున ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ వ్యవహరించిన తీరుపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి టెస్ట్ తర్వాత స్టోక్స్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తిరిగి వారికే తగిలాయని గుర్తు చేశారు. ముందస్తు 'డ్రా' ఎత్తులు వేసిన బెన్‌స్టోక్స్‌కు గిల్ కొన్ని ప్రశ్నలు సంధించి ఉంటే బాగుండేదని భారత్? సారథికి సూచించారు. అంతేకాకుండా టెస్టు క్రికెట్ చరిత్రలో ఈ మ్యాచ్ నిలిచిపోతుందని, టీమ్‌ఇండియా పోరాటం అద్భుతమని కొనియాడారు 'నాకు ఇది చాలా సంతృప్తి ఇచ్చిన మ్యాచ్. భారత జట్టు ఆడిన తీరుపై నేను చాలా గర్వపడుతున్నా. కేవలం నాలుగు వికెట్లను మాత్రమే ప్రత్యర్థికి ఇచ్చారు. మంచి పిచ్, ఫ్లాట్ పిచ్ ఏదైనా సరే తీవ్ర ఒత్తిడిలో ఉన్నప్పుడు ప్లేయర్ల ఆట ఆకట్టుకుంది. అయితే నేను ఇక్కడ నేను ఇంగ్లాండ్ జట్టును చాలా ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నా. బర్మింగ్ హామ్‌లో జరిగిన మ్యాచ్?లో ఇంగ్లాండ్?కు భారత జట్టు 600ం టార్గెట్‌ను ఇచ్చింది. ఆ సమయంలో టీమ్‌ఇండియా భయపడిందని అంటూ ఇంగ్లాండ్ నుంచి వ్యాఖ్యలు వినిపించాయి. అంతకుముందు లీడ్స్‌లో 370ం లక్ష్యాన్ని కొట్టిన జోష్?లో ఎంతైనా కొడతామని ఇంగ్లాండ్ ప్రగల్భాలు పలికింది. కానీ రెండో టెస్టులో మాత్రం 336 పరుగుల తేడాతో ఓడింది. మరి ఆ ధైర్యం ఏమైంది?' అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

'ప్రెస్ కాన్ఫరెన్స్?కు వచ్చుంటే చెప్పేవాడిని'

అలాగే శుభ్?మన్? గిల్? కూడా ప్రత్యర్థికి గట్టిగా బదులు ఇచ్చి ఉంటే బాగుండేదని సునీల్ గావస్కర్ అన్నారు. ఈ విషయంలో కాస్త కఠినంగా వ్యవహరించాలని, మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్‌కు వచ్చుంటే బాగుండేదని సూచించారు. అప్పుడు స్టోక్స్‌కు కొన్ని ప్రశ్నలు సంధించమని గిల్‌కు చెప్పేవాడినని అన్నారు. 'నువ్వు ఎందుకు 311 పరుగుల వరకూ ఆధిక్యం తీసుకెళ్లావు? 240 పరుగుల లీడ్‌తో సరిపెట్టుకోవచ్చుగా? కనీసం బెన్ స్టోక్స్ సెంచరీ తర్వాతనైనా డిక్లేర్డ్ చేయొచ్చుగా? అప్పుడు మీ బౌలర్లకు అదనంగా మరో గంట సమయం ఇవ్వొచ్చుగా?' అనే ప్రశ్నలు అడిగించేవాడిని అని తెలిపారు. అయితే, గిల్ అలా అడుగుతాడని అనుకోలేదని, అతడు మరీ సున్నితంగా ఉండే వ్యక్తి అని చెప్పారు. కానీ, తాను మాత్రం కచ్చితంగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ప్రశ్నించేవాడినేని తెలిపారు. ఇప్పుడైనా ఇవే ప్రశ్నలు అడుగుతానని గావస్కర్ వ్యాఖ్యానించారు.

## ఈసారి ఐదు రికార్డులపై శుభ్‌మాన్ గిల్ ఫోకస్..




ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో టీం ఇండియా ప్రస్తుతం 1-2తో వెనుకంజలో ఉన్నా కూడా, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ మాత్రం తన బ్యాటింగ్‌తో అందరినీ మెప్పిస్తున్నాడు. ఇప్పటివరకు 8 ఇన్నింగ్స్‌ల్లో గిల్ 722 పరుగులు చేసి, 90.25 సగటుతో రాణిస్తున్నాడు. నాలుగు శతకాలతో జైత్రయాత్ర సాగిస్తున్న గిల్ ఇప్పుడు ఐదో, చివరి టెస్ట్‌లో ఐదు ప్రపంచ రికార్డులను ఛేదించే అరుదైన ఛాన్స్ కలిగి ఉన్నాడు. మంచి ఫామ్‌లో ఉన్న గిల్‌కి ఇది చారిత్రాత్మక మ్యాచ్ కానుంది.

మరో శతకం సాధిస్తే..

ఒక్క శతకం మిగిలి ఉంది గిల్‌కు.. అది కూడా సాధిస్తే విండీస్ దిగ్గజం క్లైడ్ వాల్కాట్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును సమం చేస్తాడు. 1955లో వాల్కాట్ ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో 5 శతకాలు సాధించారు. 89 ఏళ్లుగా ఆ రికార్డు మాత్రమే ఉంది. ఇప్పటివరకు గిల్ నాలుగు శతకాలు చేశాడు. ఓవల్‌లో ఐదో శతకం సాధిస్తే, వాల్కాట్ ప్రపంచ రికార్డును చేరుకుంటాడు.

వాల్కాట్‌ను దాటి పోతాడా?

వాల్కాట్ 1955 సిరీస్‌లో మొత్తం 827 పరుగులు చేశాడు. గిల్ ఇప్పటి వరకు 722 పరుగులు చేసినా, ఓవల్ టెస్ట్‌లో రెండు పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడగలిగితే ఈ రికార్డును బ్రేక్ చేయవచ్చు. ఇది కేవలం ప్రపంచ రికార్డుగానే కాకుండా, గిల్ కెరీర్‌కు ఒక అరుదైన మైలురాయిగా నిలవనుంది.

బ్రాడ్‌మాన్ రికార్డు కూడా..

1936-37 ఆశెస్ సిరీస్‌లో డాన్ బ్రాడ్‌మాన్ కెప్టెన్‌గా 810 పరుగులు చేశాడు. టెస్టు సిరీస్‌లో కెప్టెన్‌గా చేసిన అత్యధిక పరుగుల రికార్డు ఇది. గిల్ ఇప్పటివరకు 722 పరుగులు చేశాడు. అంటే ఇంకా 89 పరుగులు చేస్తే బ్రాడ్‌మాన్ రికార్డు కూడా బ్రేక్ అవుతుంది.

సునీల్ గవాస్కర్ భారత రికార్డు కూడా

గవాస్కర్ 1971లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 774 పరుగులు చేశాడు. భారత ఆటగాళ్లలో టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఘనత ఆయనదే. ఇప్పుడు గిల్ కేవలం 53 పరుగులు చేస్తే ఈ రికార్డును అధిగమిస్తాడు. ఓవల్ టెస్ట్‌లో గిల్ ఫామ్‌లో ఉంటే ఇది సాధ్యమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కోహ్లీతో సమానంగా గిల్

ఒకే టెస్టు సిరీస్‌లో నాలుగు శతకాలు చేసిన ఆటగాళ్ల జాబితాలో గిల్ ఇప్పటికే దిగ్గజాలైన గవాస్కర్, విరాట్ కోహ్లీతో చేరిపోయాడు. ఐదో శతకం సాధిస్తే ఈ ఇద్దరినీ వెనక్కి నెట్టి ప్రత్యేక

# సినిమా చిత్రం

## అందం కోసం ఆపరేషన్.. స్పందించిన హీరోయిన్



హీరోయిన్స్ అందం పెంచుకోవడం కోసం కాస్మోటిక్ సర్జరీ చేయించుకోవడం అనేది చాలా కామన్ విషయం. హీరోయిన్స్ అందం పెంచుకోవడం కోసం కాస్మోటిక్ సర్జరీ చేయించుకోవడం అనేది చాలా కామన్ విషయం. అప్పటి తరం హీరోయిన్స్ నుంచి మొదలుకుని ఇప్పటి తరం హీరోయిన్స్ వరకు ఎంతో మంది రహస్యంగా లేదంటే ఓపెన్‌గానే కాస్మోటిక్ సర్జరీ చేయించుకున్నారు. రహస్యంగా ఉంచినా వారి రూపం ఆ విషయాన్ని చెప్పకనే చెబుతూ ఉంటుంది. చాలా మంది హీరోయిన్స్ సర్జరీతో అందం పెంచుకున్న వాళ్లు ఉన్నారు. అయితే అందులో ఎక్కువ శాతం మంది సర్జరీ చేయించుకున్న విషయాన్ని ఒప్పుకునేందుకు ఆసక్తిగా ఉండరు. అసలు కొందరు ఆ విషయం గురించి మాట్లాడేందుకు కూడా ఆసక్తి చూపించరు. అలాంటి హీరోయిన్స్ ఇండస్ట్రీలో కొందరు ఉంటే, కొందరు మాత్రం ఓపెన్‌గా మాట్లాడేస్తూ ఉంటారు. - బర్త్‌డే స్పెషల్ : సంజూ భాయ్ ఆస్తులు, వ్యాపారాలు గురించి ఈ విషయాలు తెలుసా? హీరోలకూ కాస్మోటిక్ సర్జరీలు ఇటీవల హీరోయిన్ శృతి హాసన్ కాస్మోటిక్ సర్జరీ గురించి మాట్లాడుతూ తాను అందంగా కనిపించడం కోసం ఏదైనా చేయాలి అంటే చేసేందుకు సిద్ధంగా ఉంటాను. సినిమా ప్రపంచంలో రాణించాలంటే అందంగా కనిపించాలి, అందంగా ఉండటం కోసం సర్జరీలు తప్పవు అన్నప్పుడు చేయించుకుంటే తప్పేంటి అనేది ఆమె వాదన. ఈ మధ్య కాలంలో కాస్మోటిక్ సర్జరీల గురించి మాట్లాడేందుకు హీరోయిన్స్ ముందుకు వస్తున్నారు. హీరోయిన్స్ మాత్రమే కాకుండా హీరోలు, క్యారెక్టర్ ఆర్టిస్టులు కూడా పలు సార్లు, పలు సందర్భాల్లో కాస్మోటిక్ సర్జరీ చేయించుకున్నారు. కానీ హీరోయిన్స్ గురించే మీడియాలో ఎక్కువగా ప్రచారం జరుగుతూ ఉండటం విశేషం. ఈ విషయమై తాజాగా బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ కాజోల్ స్పందించారు. - పవన్ అహంకారం వల్ల వీరమల్లు ఐదేళు పట్టింది.. సీనియర్ యాక్టర్ గ్లామర్ ప్రపంచంలో తప్పదు కాస్మోటిక్ సర్జరీ అనేది కేవలం ఆడవారికి సంబంధించిన విషయం అన్నట్లుగా మీడియాలో కథనాలు వస్తూ ఉంటాయి. హీరోయిన్స్ కాస్మోటిక్ సర్జరీల గురించి ఎక్కువగా మాట్లాడుతూ ఉంటారు. కానీ అదే మీడియాలో ఎందుకు హీరోల యొక్క సర్జరీల గురించి మాట్లాడటం లేదు అంటూ ప్రశ్నించారు. కెమెరా ముందు అందంగా కనిపించేందుకు ప్రతి ఒక్కరిపై ఒత్తిడి ఉంటుంది. ఆ ఒత్తిడి కారణంగా తప్పనిసరి పరిస్థితుల్లో కాస్మోటిక్ సర్జరీకి హీరోలు, హీరోయిన్స్ వెళ్లాల్సి ఉంటుంది. గ్లామర్ ప్రపంచంలో ఉన్నప్పుడు ఇలాంటివి తప్పవు. కానీ కేవలం హీరోయిన్స్‌ను మాత్రమే కొందరు టార్గెట్ చేస్తూ ఉండటం తనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని కాజోల్ చెప్పుకొచ్చింది.- బాక్సాఫీస్‌పై వీరిది స్పెషల్ వార్ 50 ఏళ్ల వయసులోనూ అదే అందం తాజాగా కాజోల్ నటించిన 'సర్జమీన్' సినిమా ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా ప్రమోషన్‌లో భాగంగా కాజోల్ ఈ విషయమై స్పందించారు. అందంగా కనిపించడం కోసం చేసే పనుల్లో కాస్మోటిక్ సర్జరీ ఒకటి అన్నట్లుగా ఆమె చెప్పుకొచ్చారు. అయితే ఆమె ఈ సర్జరీని చేయించుకున్నారా అనే విషయాన్ని క్లారిటీ ఇవ్వలేదు. మరో వైపు ఈమె వయసు గురించి చాలా కామెంట్స్ వస్తూ ఉంటాయి. ఈ వయసులోనూ ఇంత అందంగా ఉన్నారు అంటూ వచ్చే కామెంట్స్ గురించి స్పందిస్తూ... నేను జీవితంలో బలంగా, ఉత్సాహంగా ఉండటం కోసం ప్రయత్నిస్తాను. వయసుతో సంబంధం లేకుండా తాను జీవితాన్ని సాగిస్తున్నాను అంది. కాజోల్ ఇటీవలే 50 ఏళ్ల వయసులో అడుగు పెట్టింది. ఇప్పటికీ చాలా ఉత్సాహంగా సినిమాలు చేస్తూ, యంగ్ హీరోయిన్స్‌కి పోటీగా నిలుస్తుంది. ఈ ఏడాదిలో ఇప్పటికే ఈమె నటించిన రెండు సినిమాలు వచ్చాయి. మరో వైపు వెబ్ సిరీస్‌లపైనా ఈమె ఆసక్తి కనబర్చుతోంది. త్వరలోనే ఈమె నుంచి ఒక భారీ యాక్షన్ వెబ్ సిరీస్ వచ్చే అవకాశాలు ఉన్నాయని బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది

## బిగ్‌బాస్ షో.. ఆ రూమర్స్‌పై మల్లికా శెరావత్ రియాక్షన్ ఇదీ



సల్మాన్‌ఖాన్ హోస్ట్‌గా 'బిగ్‌బాస్ 19' (హిందీ) త్వరలో ప్రారంభం కానుంది. ఈ షోలో నటి మల్లికా శెరావత్ కంటెస్టెంట్‌గా పాల్గొనే అవకాశాలున్నాయంటూ బాలీవుడ్‌లో ప్రచారం జరిగింది. దానిపై మల్లిక స్పందించారు. తాను బిగ్‌బాస్ హౌస్‌లోకి వెళ్లడం లేదంటూ ఆ ప్రచారాన్ని ఖండించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

### బలంగా ఉండటం అంటే ఇదే.. సమంత వీడియో వైరల్

కొన్ని రోజుల క్రితమే హిందీ బిగ్‌బాస్ 19వ సీజన్ ప్రకటన వెలువడింది. ఈ కార్యక్రమం ఐదు నెలలపాటు కొనసాగనుందని సమాచారం. తొలి మూడు నెలలు సల్మాన్ హోస్ట్ కాగా, ఆ బాధ్యతలను తర్వాత అనిల్ కపూర్, కరణ్ జోహర్, ఫరాన్ ఖాన్‌లలో ఎవరో ఒకరు తీసుకునే అవకాశం ఉందని టాక్. క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ మాజీ భార్య, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ధనశ్రీ వర్మ సింగర్, 'ఇండియన్ ఐడల్ 5' విన్నర్ శ్రీరామ చంద్ర, బాలీవుడ్ నటులు రామ్ కపూర్, ఖుషి దుబే, గౌరవ్ ఖన్నా తదితరులు ఈ షోలో పాల్గొంటారని తెలిసింది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఓటీటీ 'జియో సినిమా' లో ఆగస్టు 30 నుంచి స్ట్రీమింగ్ అయ్యే అవకాశాలున్నాయి. ముందుగా ఓటీటీలో ప్రసారమయ్యే ఈ కార్యక్రమం కొన్ని గంటల తర్వాత కలర్స్ టీవీలో టెలికాస్ట్ కానుంది.

## లైవ్ స్టేజ్ షోలో హీరోయిన్ స్కర్ట్ జారింది..



పబ్లిసిటీ స్టంట్? ప్రపంచ వ్యాప్తంగా పాపులారిటీ సొంతం చేసుకున్న పాప్ సింగర్ జెన్నిఫర్ లోపెజ్ ఎప్పుడూ ఏదో ఒక విషయమై వార్తల్లో ఉంటారు. ప్రపంచ వ్యాప్తంగా పాపులారిటీ సొంతం చేసుకున్న పాప్ సింగర్ జెన్నిఫర్ లోపెజ్ ఎప్పుడూ ఏదో ఒక విషయమై వార్తల్లో ఉంటారు. అయిదు పదుల వయసు దాటినా కూడా జెన్నిఫర్ లోపెజ్ అందం గురించి మాట్లాడుకుంటూ ఉంటాం. సోషల్ మీడియాలో ఆమె అందమైన ఫోటోలు, వీడియోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. హాలీవుడ్ సినిమాల్లోనూ తనదైన సత్తా చాటిన జెన్నిఫర్ ఎన్నో స్టేజ్ షో లు చేసింది. ఆమె స్టేజ్ షో లకు ప్రేక్షకులు వేలాది మంది హాజరు అవుతూ ఉంటారు. ఆమె లైవ్ స్టేజ్ షో లకు ప్రేక్షకులు పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టి టికెట్లు కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తూ ఉంటారు. అందుకే ఆమె ఎక్కడ షో చేసినా మంచి స్పందన లభిస్తూ ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా ఆమె అనేక దేశాల్లో లైవ్ షో లు చేసింది. - హీరో, డైరెక్టర్ చాలా ట్రై చేశారు!: నిత్యా మీనన్ అయిదు పదుల వయసులోనూ జెన్నీఫర్ అందం ఈ మధ్య కాలంలో సినిమాలతో కంటే వివాదాలు, విడాకుల వార్తలతో జెన్నిఫర్ వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. ప్రపంచ వ్యాప్తంగా ఈమెకు ఉన్న అభిమానుల కారణంగా చిన్న వార్త అయినా వైరల్ అవుతూ ఉంటుంది. జెన్నిఫర్ గురించి తెలుసుకునేందుకు ఎప్పటికప్పుడు జనాలు మీడియాలో ఆమె గురించి వచ్చే వార్తలను ఫాలో అవుతూ ఉంటారు. ఆ మధ్య పెళ్లిలు, విడాకులు, బ్రేకప్‌లు అంటూ చాలా వార్తలు ఈమె గురించి వచ్చాయి. డాన్సర్‌గా ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్న జెన్నిఫర్ అయిదు పదుల వయసులోనూ తన డాన్స్‌తో అభిమానులను అలరిస్తూ ఉంటుంది. తాజాగా తన పుట్టిన రోజు సందర్భంగా ఒక భారీ స్టేజ్ షో ను చేసింది. ఆ స్టేజ్ షో లో షాకింగ్ సంఘటన జరిగింది. - బర్త్‌డే స్పెషల్ : సంజూ భాయ్ ఆస్తులు, వ్యాపారాలు గురించి ఈ విషయాలు తెలుసా? లైవ్‌లో జారిన మినీ స్కర్ట్ జెన్నిఫర్ అప్ ఆల్ నైట్ : లైవ్ ఇన్ 2025 పేరుతో పోలాండ్ వార్సాలోని పీజీఈ నారోడేవి స్టేడియంలో డాన్స్ షో చేసింది. ఈ లైవ్ కాన్సర్ట్ కు వేలాది మంది హాజరు అయ్యారు. షో కి హాజరు అయిన ప్రేక్షకులను చూసి నిర్వాహకులు సైతం షాక్ అయ్యారట. స్టేడియం మొత్తం నిండి పోయింది, అత్యధిక రేట్లకు టికెట్ కొనుగోలు చేసి మరీ షో కు హాజరు అయిన వారు ఎంతో మంది ఉన్నారు. అంత మందిని ఉత్సాహపరుస్తూ జెన్నీఫర్ స్టేజ్ షో చేయడం మొదలు పెట్టారు. ఆ సమయంలో ఆమె ధరించిన గోల్డెన్ కలర్ మినీ స్కర్ట్ జారి పోయింది. దాంతో ఒక్కసారిగా షాక్ అయిన ఆమె వెంటనే తన చేతులను అడ్డు పెట్టుకునేందుకు ప్రయత్నించింది. కానీ ఆ తర్వాత స్కర్ట్ ను గురించి వదిలేసింది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com